www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 147 | మంగళవారం | 25, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## ఖజానా ఖాళీ చేస్తే ఎలా..?

- ఆచరణ సాధ్యమైన హామీలు ఇవ్వండి
- అసెంబ్లీలో గళమెత్తిన అక్బరుద్దీన్

హైదరాబాద్,మార్చి24(వార్త వేదిక సూర్య): ఆచరణ సాధ్యమైన హామీలు ఇవ్వండి..ఖజానా ఖాళీ చేస్తూ పోతే ఎలా అంటూ అసెంబ్లీలో అక్బద్దీన్ గళమెత్తారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న వేళ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సభలో తన ప్రత్యేక శైలిలో వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వాలు ఇచ్చే హామీలు, అవి అమలయ్యే విధానం, ప్రజలకు అందే ప్రయోజనాలను ఉద్దేశించి ఆయన నేరుగా ప్రభుత్వ తీరును ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. అసెంబ్లీలో ప్రసంగిస్తున్న అక్బరుద్దీన్ ఓవైసీ, హైదరాబాద్‌లో ఉన్న ఇద్దరు ఫేకులు గురించి ఒక కథను వినిపించారు. ఈ కథ ప్రభుత్వాలు చేసే వాగ్దానాలను నమ్మే పరిస్థితి ఎంత అసాధారణంగా మారిందో

మిగతా 2లో..



## తెలంగాణలో పెరగనున్న రిజిస్ట్రేషన్ ఛార్జీలు

- ఇప్పటికైతే గడువు పెంచే యోచన లేదన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన స్పందన కనిపిస్తోందన్న మంత్రి
- భూభారతి అమల్లోకి వచ్చాక రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగుతాయని వెల్లడి

హైదరాబాద్,మార్చి24(వార్త వేదిక సూర్య): ఎల్ఆర్ఎస్‌పై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతానికి ఎల్ఆర్ఎస్ గడువు పెంచే ఆలోచన లేదని ఆయన స్పష్టం చేశారు. ఆశించిన స్థాయిలో స్పందన లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. అక్రమ లేఅవుట్లను

మిగతా 2లో..



## మూసికి నిధులు ఇస్తారా లేదా?

- గాంధీ స్మృతి వనంకి నిధులు ఇస్తారా లేదా?
- కిషన్ రెడ్డి చెప్పాలి
- ఏం లేకుండానే ప్రభుత్వం మీద బట్ట కాల్చి మీద వేస్తున్నారు
- బిజెఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్

హైదరాబాద్,మార్చి24(వార్త వేదిక సూర్య): మూసి పునరాభివృద్ధికి మీరు నిధులు కేటాయిస్తారా లేదా? మీరు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా నిధులు ఎందుకు కేటాయించడం లేదు? ముఖ్యమంత్రి ఈసా మూసి ఎక్కడైతే ప్రారంభమైందో అక్కడ బాపు ఘాట్ దగ్గర గాంధీ స్మృతి వనం కట్టి, దేశంలోనే

మిగతా 2లో..





# సహాయక చర్యల్లో వేగం పెంచండి

- ఎస్ఎల్‌బీసీ ఆపరేషన్ ఇన్చార్జిగా ఐఏఎస్ శివశంకర్ నియామకం
- సీఎస్‌కు సీఎం రేవంత్ ఆదేశం
- సీఎంకు అధికారుల పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- ఎస్ఎల్‌బీసీ సహాయ చర్యలపై సీఎం సమీక్ష

హైదరాబాద్,మార్చి24(వార్త వేదిక సూర్య): ఎస్ ఎల్ బీసీ ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను బయటకు తెచ్చేందుకు అవసరమైన సహాయక చర్యలను కొనసాగించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలను నిరంతరం దగ్గరుండి పర్యవేక్షించేందుకు ఐఏఎస్ అధికారి శివశంకర్ లోతేటిని ప్రత్యేకాధికారిగా నియమించాలని సీఎస్‌ను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం అసెంబ్లీ కమిటీ హాల్ లో ఎస్ఎల్బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదానికి సంబంధించిన కొనసాగుతున్న సహాయక చర్యల పురోగతిని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమీక్షించారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల రోజులుగా ప్రమాద స్థలిలో కొనసాగుతున్న సహాయక చర్యల పురోగతిని విపత్తు నిర్వహణ విభాగం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర వింద్ కుమార్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా ముఖ్యమంత్రికి వివరించారు. కేంద్ర రాష్ట్రాలకు చెందిన వివిధ విభాగాలతో పాటు ప్రైవేటు సంస్థలన్నీ కలిపి 25 ఏజెన్సీలు సహాయక చర్యల్లో పాలుపంచుకుంటున్నాయని చెప్పారు.

మిగతా 2లో..



## హైడ్రా పేరుతో దందాలు చేస్తే కఠిన చర్యలు

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక

హైదరాబాద్,మార్చి24(వార్త వేదిక సూర్య): హైడ్రా పేరుతో లావాదేవీలు, సెటిల్‌మెంట్లు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. ఇలాంటి దందాలను చూస్తూ ఊరుకునేది లేదని సోమవారం ఆయన స్పష్టం చేశారు. వంశీ రామ్ బిల్డర్స్‌పై ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈ విష యంపై చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. ఒక్క వంశీరామ్ బిల్డర్స్ మాత్రమే గాకుండా, రాజ్‌పుష్ప వంటి బిల్డర్స్‌కు కూడా బఫర్ జోన్లలో డంపింగ్ చేశారని రంగనాథ్ తెలి పారు. వారందరికి ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. హైడ్రా పేరుతో సెటిల్‌మెంట్లు- చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## సంజయ్‌ను మోడీ తక్షణమే కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలి

- రేవంత్ రెడ్డి కళ్ళలో ఆనందం కోసమే కేసీఆర్‌పై సంజయ్ ఆరోపణలు
- ఆ తలమాసిన అధికారి పేరును దమ్ముంటే సంజయ్ బయట పెట్టాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్
- కేసీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేసిన బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలని బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు



హైదరాబాద్,మార్చి24(వార్త వేదిక సూర్య): కేంద్రమంత్రి సంజయ్ గత ఎన్నికల్లో తనను గెలిపించిన సీఎం రేవంత్‌రెడ్డి కళ్లలో మెరుపుల కోసమే, తమ పార్టీ అధినేత కేసీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసూజు శ్రవణ్ మండిపడ్డారు. ఎవడో తలమాసిన అధికారి పేరు అడ్డుపెట్టుకుని ఆరోపణలు చేస్తున్న సంజయ్‌కు దమ్ముంటే , ఆ అధికారి పేరు చెప్పాలని సవాల్ చేశారు. కేసీఆర్‌పై ఆరోపణలు చేసిన బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ, దాసోజు నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ అత్యంత నీచమైన ,సభ్య సమాజం హర్షించని ఆరోపణలు చేశారు. బండి సంజయ్ తాను కేంద్ర మంత్రినని మరచి కార్పొరేటర్ కన్నా హీనంగా మాట్లాడారు. రేవంత్ రెడ్డి కళ్ళలో ఆనందం కోసమే సంజయ్ కేసీఆర్ పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. బీదర్‌లో దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్ నడిపారని, ఎవరో పోలీసు అధికారి తనకు చెప్పారని సంజయ్ అన్నారు .ఆ తలమాసిన అధికారి పేరును దమ్ముంటే సంజయ్ బయట పెట్టాలి. ఏడు సార్లు ఎమ్మెల్యే ,మూడు సార్లు ఎంపీగా పదేళ్ల పాటు సీఎంగా పని చేసిన కేసీఆర్ పై.. భాద్యతాయుతమైన కేంద్ర మంత్రి పదవిలో ఉంటూ

మిగతా 2లో..

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి

- "యూఎస్ - ఇండియానా" రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను కోరిన మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,మార్చి24(వార్త వేదిక సూర్య): తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలను వివరించి... ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా యూఎస్ - ఇండియానాకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. సోమవారం అసెంబ్లీ కమిటీ హాల్లో "ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్" డియెగో మోరాలెస్ నేతృత్వంలో ప్రతినిధుల బృందం మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు...



తెలంగాణలో పారిశ్రామికా భివృద్ధికి ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలు, పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సహకాలను వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు చేర్చేందుకు ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తుందన్నారు. ఈ లక్ష్య సాధనలో పారిశ్రామిక రంగం కీలక పాత్ర పోషించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు.

ఈ ఏడాది దావోస్ పర్యటనలో తెలంగాణలో రూ.1.78 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన పారిశ్రామికవేత్తలతో చేసుకున్న ఒప్పందాల గురించి తెలిపారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌కు హబ్‌గా మారుతున్న

మిగతా 2లో..



## రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలు

- సీఎం అయినంక కూడా అదే ఏడుపు
- మిషన్ భగీరథ నీళ్లకు కోత పెట్టింది
- గజ్వేల్ మీద కేసీఆర్‌ది కన్నతండ్రి ప్రేమ
- రేవంత్‌ది సవతి తల్లి ప్రేమ
- మాజీ మంత్రి హరీష్ రావు

గజ్వేల్,మార్చి24(వార్త వేదిక సూర్య): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలకు, దిగజారుడు, దివాళాకోరు రాజకీయాలకు పాల్పడుతున్నారు. కేసీఆర్‌కి - గజ్వేల్‌కు ఉన్నది తల్లీ పిల్లల పేగుబంధం. కేసీఆర్ గజ్వేల్‌ను తెలంగాణలో ఇతర పట్టణాలకు ఆదర్శంగా తీర్చి దిద్దారు. ఇవాళ వారి కృషితోనే గజ్వేల్‌ను సకల సౌకర్యాలతో

మిగతా 2లో..

## ధాన్యం కొనుగోళ్లలో నల్లగొండను మొదటి స్థానంలో ఉంచుతాం

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ బ్యూరో, (వార్త వేదిక సూర్య): ధాన్యం కొనుగోలులో నల్గొండ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.

సోమవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాలభావి వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ రైతులు రబీ ధాన్యాన్ని శుభ్రం చేసి, ఆరబెట్టి తేమను పరీక్షించుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసిందని, అంతేకాక సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధాన్యం సేకరణ, కొనుగోలులో రైతులు, పిఎసిఎస్‌లు, ఐకెపి కేంద్రాలు ప్రభుత్వానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ రబిలో జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని అవసరమైతే ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాలను పెంచుతామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేకించి ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీరు ,ఓఆర్ఎస్ పాకెట్లు ఏర్పాటు చేయాలని, తాటి మట్టలతో నీడను ఏర్పాటు చేయాలన్నారు. మిల్లర్లు న్యాయంగా వ్యాపారం చేయాలని, తప్పులు చేయవద్దని, తేమ పేరుతో అనవసరంగా రైతులను ఇబ్బందులు చేయవద్దని,లేదంటే తీసుకుంటామని

మిగతా 2లో..

## పెరిగిన ఎంపీల జీతాలు

- 24 వేలు పెంపు
- భత్యాలు, సౌకర్యాల పెంపు
- కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

ఢిల్లీ, మార్చి24(వార్త వేదిక సూర్య): పార్లమెంటు సభ్యుల వేతనాలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎంపీల జీతాలు, అలవెన్సులు, పింఛన్లను సవరించింది. పెంచిన వేతనాలు, అలవెన్సులు 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తిస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల జీతం నెలకు రూ.1 లక్ష నుంచి రూ.1.24 లక్షలకు పెరిగింది. రోజువారీ భత్యం రూ.2,000 నుంచి రూ.2,500కు.. మాజీ ఎంపీల పింఛన్‌ను



నెలకు రూ.25,000 నుండి రూ.31,000కు పెంచారు. ఐదేళ్ల సర్వీసు తర్వాత, ప్రతి సంవత్సరం అదనపు పింఛన్‌ను రూ.2,000 నుండి రూ.2,500కు పెంచినట్లు పేర్కొన్నారు.

2018 ఏప్రిల్‌లో సిట్టింగ్, మాజీ ఎంపీలకు చెల్లించే జీతం, అలవెన్సులను సవరించారు. ఆ సమయంలో ద్రవ్యోల్బణం, జీవన వ్యయం పెరుగుదలను దృష్టిలో

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# పదోతరగతి పరీక్షలలో ఫ్లయింగ్ స్కాడ్ ఆకస్మికంగా తనిఖీ

**మోత్కూరు, మార్చి 24 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదోతరగతి పరీక్షలను సోమవారం నాడు జిల్లా ఫ్లయింగ్ స్కాడ్ మాధవ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అనుగుణంగా పాఠశాలలో త్రాగునీటి సౌకర్యంతో పాటు మౌళిక సదుపాయాలపై పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం నాడు జరిగిన ఇంగ్లీష్ పరీక్షలకు 183 మంది విద్యార్థులకు 183 మంది హాజరైనట్లు ఎం.ఈ.ఓ.తీపిరెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు.

# ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కలిసిన జగిత్యాల జిల్లా హమాలి వర్కర్స్ యూనియన్ సభ్యులు

**జగిత్యాల మార్చి 24 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం




దృష్టికి హమాలి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు వినతిపత్రాన్ని వినతిపత్రం అందజేశారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఏ వి రెడ్డి

**నాంపల్లి మార్చి 24 న్యూస్ (వార్త వేదిక సూర్యా):**
నాంపల్లి మండలం పసునూర్ గ్రామంలోని పంబాల యాదయ్య భార్య పంబాల శంకరమ్మ అనారోగ్యంతో పదిరోజుల క్రితం చనిపోగ విషయం తెలుసుకున్న



తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించి 20,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పి మరియు వారి పిల్లల చదువుల విషయంలో ఇంకా వారికి ఏ ఇబ్బంది వచ్చినా అండగ ఉంటానని హామీ ఇచ్చారు
ఈ కార్యక్రమంలో మాజీ సిగిల్వెండో చైర్మన్ నక్క చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ సల్వాది రాములు, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ అబ్బాస్, సీనియర్ నాయకులు దండిగ సాలయ్యా, షేక్ జానీ, చిత్రియాల వెంకన్న, వీరమల్ల శేఖర్,రాజు, రామస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

# వినతి పత్రం అందజేత

**నల్లగొండ టౌన్, మార్చి 24 (వార్తా వేదిక సూర్య):**
హైదరాబాదులోని బంజర హిల్స్ రోడ్ నెంబర్ 12 మినిస్టర్ కోటర్స్‌లో సోమవారం రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన పెండింగ్ బిల్లుల గురించి రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి



యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో మంత్రిగారిని కలిసి వినతి పత్రం అందజేసారు. అనంతరం మాట్లాడుతూ వారు మాట్లాడుతూ.. ఈ అసెంబ్లీ సమావేశాల్లో మా సర్పంచుల పెండింగ్ బిల్లుల మీద ప్రభుత్వం ఎస్ ఎఫ్ సి స్టేట్ ఫైనాన్స్ నుంచి నిధులు విడుదల చేయాలని స్పష్టమైన ప్రకటన ప్రభుత్వం చేయాలని కోరారు. రాష్ట్రంలో పెండింగ్ బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులతో అనేకమంది సర్పంచులు సూసైడ్ చేసుకున్నారు. చాలా కుటుంబాలు చిన్నాభిన్నమై రోడ్డున పడ్డాయి ఇప్పటికైనా ప్రభుత్వం పెద్ద మనసుతో ఆలోచించి రావాల్సిన పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షుడు మల్లయ్య, సహాయ కార్యదర్శిలు మేడబోయిన గణేష్ , బొడ్డు నరసింహులు యాదవ్, రాష్ట్ర నాయకులు హేమలత అరవింద్ రెడ్డి, బస్వాపురం స్వప్న అంజయ్య గౌడ్, గంగాపురం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# వినోద్ అంత్యక్రియల కొరకు ఆర్థిక సహాయం చేసిన రవన్న..

**నాంపల్లి మార్చి 24 న్యూస్(వార్త వేదిక సూర్యా):**
నాంపల్లి మండలం జాన్ తండా గ్రామ పంచాయతీ కి చెందిన రమావత్ వినోద్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గారు కొన్ని అనివార్య కారణాల వలన అంత్యక్రియలకు రాలేకపోయిన కానీ తన అనుచరుడు సపవత్ సర్దార్ గారి ద్వారా 5000 రూపాయల ఆర్థిక



సహాయం వినోద్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్దార్. శ్రీనివాస్.బాషా. కొట్య. శ్రీను.రాజు. గణేష్. యాదగిరి. చందర్. తరుణ్. మల్లేష్.చందు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలు

**మొదటి పేజీ తరువాయి..**
అలరారే ఒక ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దారు. ఒకప్పుడు గజ్వేల్ అంటే కక్షలు, కుట్రలు, భౌతిక దాడులు, పోలీస్ కేసులు.

కేసీఆర్ వచ్చిన తర్వాత గజ్వేల్‌ను ప్రేమ, అభిమానాలకు, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా తీర్చిదిద్దారు. గజ్వేల్లో అనునిత్యం అభివృద్ధి, సేవా కార్యక్రమాలను కొనసాగించారు. దేశ ప్రధాన మంత్రిని కూడా గజ్వేల్‌కు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ దే. ఎండకాలం వచ్చిందంటే అక్కా చెల్లెల్ల బాధలు వర్ణణాతీతం- గజ్వేల్లో తాగునీటి కోసం కటకటలాడేవారు.

ట్యాంకర్లతో పాటు, ఆటోల్లో, రిక్షాల్లో, డ్రమ్ములు పెట్టుకొని మంచినీళ్లు తెచ్చుకునే పరిస్థితి గ్రామాల్లో, గజ్వేల్ పట్టణంలో ఉండేది. కేసీఆర్ మిషన్ భగీరథను తెచ్చి మొట్టమొదలు చెల్లెళ్ల దాహార్తిని తీర్చారు. ఏ అక్కా చెల్లెల్లు నీళ్ల కోసం బిందెలు పట్టుకొని రోడ్లపైకి రాకుండా చేశారు. కేసీఆర్ ప్రతి ఇంట్లో మిషన్ భగీరథ నీళ్లతో ప్రతి ఇంట్లోని అక్కా చెల్లెళ్లను పలకరిస్తున్నారు.

కానీ, ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది - మిషన్ భగీరథ నీళ్లకు కోత పెట్టింది. మొదటి అంతస్తుకు నీళ్లొచ్చేవి, ఇవాళ నీళ్లు సరిగా రావడం లేదు. ఒకప్పుడు గజ్వేల్ రైతులు సాగునీరు లేక, కరెంటు లేక, ఉన్న భూములకు ధరల్లేక ఆత్మ విశ్వాసం కోల్పోయి, ఆత్మహత్యలకు పాల్పడే ప్రాంతంగా ఉండేది.

కేసీఆర్ కృషితో ఇటు మల్లన్నసాగర్, అటు కొండ పోచమ్మ సాగర్, గలగల పారే గోదావరి జలలాతో ధాన్యలక్ష్మి తాండవం చేస్తున్నది. ఇవాళ గజ్వేల్లో బంగారమోలె పంటలు పండుతున్నయి. ఎకరం 4-5 లక్షల్లేని భూముల ధరలు 1 కోటి నుంచి 4 కోట్ల వరకు పెరిగాయి. కానీ, ఇవాళ రేవంత్ రెడ్డి దరిద్రపు పాలన వల్ల గజ్వేల్లో ధనలక్ష్మి మాయమైపోతున్నది, భూముల ధరలు పడిపోతున్నయి

ఎవరికన్నా ఆపద ఉండి అమ్ముకుందామంటే, కొనే దిక్కు లేకుండా అయిపోయింది. కేసీఆర్ రాకముందు గజ్వేల్ లో పాఠశాలలు పాత బూత్ బంగ్లాల వలె ఉండేవి. గజ్వేల్ ను బ్రహ్మాండమైన ఎడ్యుకేషన్ హబ్ గా మార్చిండు కేసీఆర్. యూనివర్సిటీలతో, కార్పొరేట్ స్కూళ్లతో పోటీపడేలా ఫారెస్ట్ యూనివర్సిటీ, హార్టికల్చర్ యూనివర్సిటీ, గురుకుల పాఠశాలలతో సరస్వతీ నిలయంగా తీర్చిదిద్దారు. ఎక్కడ గోదావరి - ఎక్కడ పాండవుల చెరువు, ఆనాడు విడాకుల పంచాయతీలకు కేరాఫ్ అడ్రస్ ఉండేది ఈ చెరువు. ఇవాళ పసిపిల్లలు సాయంత్రం పూట కేరింతలు కొడుతూ ఆడుకుంటున్నరు. గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ రోడ్డు అయితే నేనే వందసార్లు వచ్చిన. 3 కిలో మీటర్ల 36 గుంతలు ఉంటుండె - నాలుగు లేన్ల రహదారిని చేసిండు. రహదారుల పక్కన పచ్చని చెట్లలో, బైపాస్ రోడ్డులో కేసీఆర్ కనిపిస్తడు.

గజ్వేల్ లో జరిగిన అసాధారణ ప్రగతిలో కేసీఆర్ కనపడుతారు. గజ్వేల్ కు కలగానే మిగిలిన, రైలును తెచ్చిండు కేసీఆర్, ఎరువులు దింపే రాక్ పాయింట్ పెట్టించిండు.గజ్వేల్ కు - కేసీఆర్ కు మధ్య ఉండేది తల్లీబిడ్డల అనుబంధం. కానీ, రేవంత్ రెడ్డి ఇవాళ చిల్లర మాటలు, కుళ్లు మాటలు మాట్లాడుతున్నరు. రేవంత్ రెడ్డీ, నీ పాలనలో గజ్వేల్ కు 1 రూపాయి పని అయినా చేసినవా?

కేసీఆర్ మంజూరు చేస్తే, టెండర్లు అయి, నడుస్తున్న 181 కోట్ల రూపాయల పనులు రద్దు చేసినవు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ గజ్వేల్ ను కండ్లల్లో పెట్టుకున్నవు. గజ్వేల్ అభివృద్ధి మీద ఏడ్చినవు, కుళ్లినవు, ఇవాళ సీఎం అయినంక కూడా అదే ఏడుపు. కేసీఆర్ గర్జిస్తేనే మల్లన్నసాగర్ గేట్లు తెరిచినవు. నీ పరిపాలనలో తెలంగాణ జనం అల్లాడుతున్నరు.

కేసీఆర్ అంటే రైతుబంధు - రేవంత్ అంటే రైతుబంధును మింగిన రాబందు. నీ బూటకపు రుణమాఫీ సగం మందికిపైగా కానేలేదు. నీ 15 నెలల పాలనలో గజ్వేల్ కు ఇచ్చిందేమీ లేదు. కేసీఆర్ పై మాట్లాడే అర్హత, హక్కు నీకు లేవు. వేల కోట్ల అభివృద్ధి చేసి చూపిన్రు కేసీఆర్. చిల్లర రాజకీయాలు మాను రేవంత్ రెడ్డి. నీవు గజ్వేల్లో చిల్లర రాజకీయాలు మాట్లాడినా ప్రజలు కేసీఆర్ కే బ్రహ్మరథం పట్టిన్రు. గజ్వేల్ మీద కేసీఆర్ ది కన్నతండ్రి ప్రేమ - రేవంత్ ది సవతి తల్లి ప్రేమ.

నీది నిజమైన ప్రేమ అయితే రద్దు చేసిన 181 కోట్ల పనులను ప్రారంభించు, పునరుద్ధరించు, కొత్త పనులు మంజూరు చేయి. కేసీఆర్ ది గజ్వేల్ మీద కడుపు నింపే ప్రేమ, బతుకునిచ్చే ప్రేమ - రేవంత్ దేమో కపట ప్రేమ. వెజ్ నాన్ వెజ్, మల్లన్నసాగర్, కొండ పోచమ్మ సాగర్ కడితే రైతులు బతుకుతున్నరు. గజ్వేల్ కు దశ దిశ ఇచ్చిండు కేసీఆర్. ఒక నాడు గజ్వేల్ అంటే గ్రామం, కరువు, తాగునీటికి కటకట.

ఇవాళ సకల వసతులతో కూడిన ఆదర్శ పట్టణం గజ్వేల్. మల్లన్నసాగర్ నిర్వాసితులు 90 శాతం మందికి 1260 కోట్లు కేసీఆర్ ఇచ్చారు. 10శాతం మిగిలిపోయిన వారికి కూడా 150 నుంచి 200 కోట్లు కూడా ఇవ్వు. మల్లన్నసాగర్ నిర్వాసితుల కోసం అసెంబ్లీలో నేను 26వ తేదీన కట్ మోషన్ ఇచ్చిన. మల్లన్న సాగర్ నిర్వాసితుల పక్షాన ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తాం.

# ధాన్యం కొనుగోళ్లలో నల్లగొండను మొదటి స్థానంలో ఉంచుతాం

(మొదటి పేజీ తరువాయి)
హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యానికి ప్రోత్సాహం ఇవ్వడంలో భాగంగా 500 రూపాయలు బోనస్ ఇస్తున్నదని, ఉగాది నుండి ఉమ్మడి నల్గొండ జిల్లా హుజూర్నగర్ నుండి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని, గతంలో ధాన్యం రీసైకిలింగ్ అయ్యే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఏ ఎం ఆర్ పి ఉదయ సముద్రం ద్వారా సాగు నీరు అందించామని, దీనివల్ల ఈ సంవత్సరం లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగిందని, ఎల్లారెడ్డిగూడెం వరకు సాగునీరు అందిస్తున్నామని, శ్రీశైలం హైడెల్ ప్రాజెక్టు ద్వారా ఏఎమ్ఆర్పి నుండి నీరు తీసుకురానున్నామని ఆయన తెలిపారు. బ్రాహ్మణ వెల్లేముల పూర్తి చేయడం ద్వారా మర్రిగూడెం చెరువుకు నీళ్లు ఇస్తామని, కాలువల ద్వారా నీరు అందించేందుకు భూసేకరణ పూర్తి చేయడం జరిగిందని, బ్రాహ్మణ వెల్లేముల ద్వారా కట్టంగూరు, నార్కెట్ పల్లి, మునుగోడులో రానున్న మూడు, నాలుగు నెలల్లో కాలువలు పూర్తయితే లక్ష ఎకరాలకు నీరు రానుందని తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం పనులను పూర్తి చేస్తామని, ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని ఆయన చెప్పారు .

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ధాన్యాన్ని ధృవీకరించాలని ,దొడ్డు,సన్న ధాన్యాన్ని వేరువేరుగా నింపాలని, ధాన్యం కొనుగోలుకు ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేయడం



జరిగిందని ,ఈ స్క్వాడ్స్ ఎప్పుడు అందుబాటులో ఉండాలని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి రెండు సీజన్లకు సాగునీరు అందించడం వలన లక్ష ఎకరాలయకట్టు పెరిగిందని, ధాన్యం రాకను బట్టి అవసరమైతే కొనుగోలు కేంద్రాలు పెంచుతామన్నారు. గత సంవత్సరం సన్న బియ్యం 45 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించిన రైతులకు 22 కోట్ల రూపాయల బోనస్ చెల్లించడం జరిగిందని, వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువమంది సన్న ధాన్యం పండించడంపై దృష్టి సారించాలన్నారు.

డి సి సి బి చైర్మన్ కుంభం శ్రీనివాస రెడ్డి,పి ఏ సి ఎస్ చైర్మన్ నాగరత్నం రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్,అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి హరీష్, తదితరులు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,డిసిఓ. పత్యా నాయక్, మార్కెటింగ్ ఏ డి ఛాయాదేవి ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పెరగనున్న రిజిస్ట్రేషన్ ఛార్జీలు

(మొదటి పేజీ తరువాయి)
రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్లను సస్పెండ్ చేస్తున్నామని ఆయన తెలిపారు.

ఎవరూ ఇబ్బంది పడవద్దనే ఉద్దేశంతో ఎల్ఆర్ఎస్ అమలు చేస్తు న్నామని ఆయన స్పష్టం చేశారు. భూముల రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. భూమికి మ్యాప్ లేని వారికి కూడా సర్వే చేయించి నిర్ధారిస్తామని తెలిపారు. భూభారతి అమల్లోకి వచ్చాక రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయని స్పష్టం చేశారు. దాదాపు వెయ్యి మంది సర్వే యర్లను నియమిస్తామని మంత్రి వెల్లడించారు.

# సహాయక చర్యల్లో వేగం పెంచండి

(మొదటి పేజీ తరువాయి)
మొత్తం 700 మంది సిబ్బంది ఈ ఆపరేషన్ లో నిమగ్నమైనట్లు చెప్పారు. సొరంగంలో కూలిన రాళ్లు, టీబీఎం విడిభాగాలను వెల్డింగ్ చేసి బయటకు తీస్తున్నామని, ఎప్పటి కప్పుడు అక్కడ పేరుకున్న మట్టి, రాళ్ల దిబ్బలు, పూడిక, ఊట నీటిని బయటకు తొలగిస్తున్నామని చెప్పారు. రెస్క్యూ ఆపరేషన్ కళ్లకు కట్టించేలా ప్రమాదం జరిగిన రోజున, ఇప్పుడున్న పరిస్థితుల ఫొటోలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ప్రదర్శించారు. ఇన్లెట్ వైపు నుంచి సొరంగంలో 14 కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగినందున గాలి, వెలుతురు తక్కువగా ఉండటంతో సహాయక చర్యలు చేపట్టడం సంక్లిష్టంగా సాగుతోందని అధికారులు వివరించారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో 30 మీటర్లు అత్యంత ప్రమాదకర జోన్‌గా గుర్తించి నట్లు చెప్పారు. జీఎస్ఐ, ఎన్జీఆర్ఐ శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం అక్కడ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాల్సి ఉంటుందనే అభిప్రాయం వెలిబుచ్చారు. ప్రమాదానికి గురైన కార్మికుల ఆచూకీ కనుక్కునేందుకు అత్యంత ప్రాధాన్య మివ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

ఈ ఆపద సమయంలో చేపట్టాల్సిన అత్యవసర పనులకు కేంద్రం నుంచి అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు.

ఫిబ్రవరి 22వ తేదీన ఎస్ఎల్బీసీ సొరంగ ప్రమాదం జరిగింది. ఎనిమిది మంది కార్మికులు ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు. వీరిలో గుర్ ప్రీత్ సింగ్ మృతదేహం మార్చి 9వ తేదీన లభ్యమైంది. మిగతా కార్మికులను గుర్తించేందుకు ఆపరేషన్ కొనసాగించాలని, అవసరమైన అన్ని ప్రత్యామ్నాయాలను అనుసరించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎక్స్పర్ట్ కమిటీ సూచనల మేరకు పనులు కొనసాగించాలని అన్నారు.

తెలంగాణ, ఆంధ్రా సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ అజయ్ మిశ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్య నాథ్ దాస్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఎన్జీఆర్ఐ, జీఎస్ఐ, సింగరేణి, హైడ్రా, ఫైర్ సర్వీసెస్ ప్రతినిధులు, ఎస్ఎల్బీసీ పనులు చేపడుతున్న కాంట్రాక్టు కంపెనీ ఎండీ పంకజ్ గౌర్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఖజానా ఖాళీ చేస్తే ఎలా..?

(మొదటి పేజీ తరువాయి)
చెప్పారు. ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నో హామీలు ఇస్తుంటాయి. అయితే, ఆ హామీలను నెరవేర్చడానికి అవసరమైన నిధులు లేవు. 'ఇది చేస్తాం, అది ఇస్తాం' అంటూ ప్రజలను విశ్వసింపజేసేలా హామీలు ఇస్తూ, ఆర్థిక భారం పెంచుకుంటే రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోతోందని ఆయన అన్నారు.

కేవలం ప్రచార హామీలతో కాకుండా, నిజంగా అమలు చేయగలిగే విధంగా హామీలు ఇచ్చి, ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నేను ఎవరినీ లక్ష్యంగా వ్యాఖ్యలు చేయడం లేదు, కానీ మధ్య తరగతి ప్రజలు నలిగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వాలు చాలా హామీలు ఇచ్చినా, ప్రయోజనం పొందే స్థాయిలో ప్రజలకు అందడం లేదు. ఈ వ్యాఖ్యల ద్వారా, ప్రభుత్వ విధానాలను పునఃసమీక్షించి, అసలు లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# మూసికి నిధులు ఇస్తారా లేదా?

(మొదటి పేజీ తరువాయి)
బాపుఘాట్ అభివృద్ధి చేసుకోవాలని సిఎం ఆలోచన. అలా చేయడం వల్ల అక్కడ అభివృద్ధి చేసుకోవచ్చు. ఒక నగరంలో రెండు ప్రాంతాలను కలుపుతూ నదులు పోయే ప్రాంతాల్లో అభివృద్ధి చెందుతుంది. అంతర్జాతీయ స్థాయిలో బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది. ఏదో దుర్బుద్ధి ఉందని ప్రభుత్వం ను బదనం చేస్తున్నారు, మీ మేనిఫెస్టో లో మూసి ప్రక్షాళన ఉంది. దానికి నిధులు ఎందుకు కేటాయించలేదు?
మూసి కి సంబంధించి నిధులు ఇస్తారా లేదా? హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి చెప్పాలి. మీరు మేనిఫెస్టో లో పెట్టిన మూసికి నిధులు ఇస్తారా లేదా? మూసి అభివృద్ధి తెలంగాణ లో అంతర్భాగం కాదా? అనేక రాష్ట్రాల్లో కాలువల అభివృద్ధికి నిధులు ఇస్తున్నారు. గాంధీ గారిని వ్యతిరేకించే మీరు గాంధీ గారి స్మృతి వనం కి నిధులు ఇస్తారా లేదా? తెలంగాణ ప్రజలకు చెప్పాలి
హైదరాబాద్‌కి సంబంధించి అంశాల్లో మీరు మేనిఫెస్టో లో పెట్టారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ముందుకు తీసుకుపోతున్నమ్. మూసి నిర్వాసితులను బలవంతంగా ఎక్కడ తొలగించడం లేదు వాటిని పునరావాసం కల్పిస్తూ అన్ని రకాల సహకారం ఇస్తున్నాం. హైదారాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తామని మేనిఫెస్టో లో చెప్పారు. మరి నిధులు ఎందుకు కేటాయించడం లేదు? ఏం లేకుండానే ప్రభుత్వం మీద బట్ట కాల్చి మీద వేస్తున్నారు.

# సంజయ్‌ను మోడీ తక్షణమే కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)
ఆరోపణలు చేయొచ్చా? నేరం గురించి తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వకపోతే ఆరోపణ చేసిన వారి తప్పవుతుంది. కేవలం సంచలనాల కోసమే తప్పుడు ఆరోపణలు చేసిన బండి సంజయ్ పై, పోలీసులు తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. బండి సంజయ్ లాంటి వ్యక్తి మంత్రిగా కొనసాగడం కేంద్ర ప్రభుత్వానికే అవమానకరం. బండి సంజయ్‌ను నరేంద్ర మోడీ తక్షణమే కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలి.కరీంనగర్ నుంచి ఎంపీ గా గెలిచేందుకు సహకరించిన రేవంత్ రెడ్డి మెప్పు పొందేందుకు బండి సంజయ్ చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. బండి సంజయ్ ని బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించడానికి ఫార్మా ,ఐటీ కంపెనీల నుంచి ఆయన చేసిన వసూళ్ల దందానే కారణం. బండి సంజయ్ తన ఆరోపణల పై ఎన్ ఐ ఏ ,ఈడీ ,సిబిఐ లకు ఎందుకు ఫిర్యాదు చేయలేదు ? తెలంగాణ సమాజం చైతన్యవంతమైన సమాజం .బండి సంజయ్ పిచ్చి ఆరోపణల పై తగిన విధంగా బదులిస్తుంది.

# పెరిగిన ఎంపీల జీతాలు

(మొదటి పేజీ తరువాయి)
ఉంచుకుని ఎంపీల మూల వేతనాన్ని నెలకు రూ. 1,00,000గా నిర్ణయించారు. 2018 సవరణ ప్రకారం, వేతనాలకు అదనంగా, ఎంపీలు తమ కార్యాలయ నిర్వహణ, ఓటర్లతో సంబంధాలు కొనసాగించడానికి నియోజకవర్గ భత్యంగా రూ. 70,000 పొందుతున్నారు. దీనితోపాటు, నెలకు కార్యాలయ భత్యంగా రూ. 60,000, పార్లమెంటరీ సమావేశాల సమయంలో రోజువారీ భత్యంగా రూ. 2,000 అందుకుంటున్నారు. ఈ అలవెన్సులు కూడా ఇప్పుడు పెరగ నున్నాయి. ఎంపీలకు ఫోన్, ఇంటర్నెట్ వినియోగం కోసం వార్షిక భత్యం కూడా లభిస్తుంది. తమ కుటుంబ సభ్యులతో కలిసి సంవత్సరానికి 34 ఉచిత దేశీయ విమాన ప్రయాణాలు, వృత్తిపరమైన, వ్యక్తిగత ఉపయోగం కోసం ఎప్పుడైనా ఫస్ట్ క్లాస్ రైలు ప్రయాణం చేయవచ్చు. రోడ్డు మార్గం గుండా వెళితే మైలేజ్ అలవెన్స్ కూడా క్లెయిమ్ చేసుకోవచ్చు. ఎంపీలు సంవత్సరానికి 50,000 యూనిట్ల ఉచిత విద్యుత్ మరియు 4,000 కిలో లీటర్ల నీటిని కూడా పొందుతారు. ప్రభుత్వ గృహ వసతిని కూడా భరిస్తుంది. ఐదేళ్ల పదవీకాలంలో, ఎంపీలకు ఢిల్లీలో అద్దె లేని వసతి కల్పిస్తారు. అధికారిక వసతిని ఉపయోగించకూడదనుకునే వ్యక్తులు నెలవారీ గృహ అద్దె భత్యం పొందడానికి అర్హులు. సీనియారిటీ ఆధారంగా హాస్టల్ గదులు, అపార్ట్‌మెంట్లు లేదా బంగ్లాలు పొందవచ్చు.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి

(మొదటి పేజీ తరువాయి)
తెలంగాణ వైపు యావత్తు ప్రపంచం చూస్తుందన్నారు. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే సంస్థలు, వ్యక్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అనేక ప్రపంచ ఐటీ దిగ్గజ సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలను నిర్వర్తిస్తున్నాయన్నారు. పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య నెలకొన్న అంతరాన్ని తగ్గించి... నాణ్యమైన మానవ వనరులను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ప్రారంభించామన్నారు. నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో ప్రస్తుత మార్కెట్ అవసరాలకు కోర్సులను అందిస్తున్నా మన్నారు.

ఐటీ రంగంలోనే కాకుండా బయోటెక్, ఫార్మా తదితర రంగా ల్లోనూ తెలంగాణ గ్లోబల్ మార్కెట్‌లో అత్యుత్తమ స్థానంలో ఉందన్నారు. ఎలీలిల్లీ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ప్రారంభిం చిందన్నారు. మెడికల్ డివైజెస్, ఔషధ పరిశ్రమ, జీవ విజ్ఞానం, వ్యవసాయం, తయారీ తదితర రంగాల్లో ఇండియానా రాష్ట్రంతో కలిసి పని చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి తమ రాష్ట్రంలో పర్యటించాలని మంత్రి శ్రీధర్ బాబును డియెగో మోరాలెస్ ఆహ్వానించారు. కార్యక్ర మంలో ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్ డియెగో మోరాలెస్ సతీమణి సిడోనియా నికోల్, సోజోస్ క్యాపిటల్ సీఈఓ ఫాబియో పెరేజ్ పెరేర్యా, ఇండియానా- ఇండియా బిజినెస్ కౌన్సిల్ అధ్యక్షుడు రాజు చింతల, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, టీజీఐఐసీ సీఈఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## సమాజ సేవలో డాక్టరేట్ అందుకున్న 'రుద్రాల'

**ఎల్ బి నగర్, మార్చ్ 24(వార్త వేదిక సూర్య):**
సమాజ సేవ చేస్తూ సమాజంలో విశిష్ట సేవలు అందించినందుకు గాను యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్, గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ జర్మనీ వారు 2025 గాను ఎల్బీనగర్ కు చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రుద్రాల స్వామి మాదిగకు డాక్టరేట్ పట్టాకు ఎంపిక చేసారు. ఈ మేరకు ఈనెల 23 న ఆదివారం పాండిచ్చేరిలో జరిగిన కార్యక్రమంలో డాక్టరేట్ పట్టాను మైసూర్ విభ ఎడ్యుకేషన్ ఇన్స్ ట్యూట్ అంబికా నజరత్ ప్రెసిడెంట్ దుర్గానిధి స్టాలిన్, గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ జార్జ్ ఫ్రెయండ్ పీటర్ లు అందించారు. డాక్టరేట్ పట్టా అందుకున్నందుకు గాను స్వామిని పలువురు ప్రశంసించారు.

## బీజేఎంసీలో వన్ డే వన్ థీమ్ కార్యక్రమం

### - పాల్గొన్న కమిషనర్ శరత్ చంద్ర

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ తెలంగాణ ఆదేశాల మేరకు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వన్ డే వన్ థీమ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బండ్లగూడ జాగీర్ సాలిడ్వేస్ట్ మేనేజ్మెంట్ రిసోర్స్ పార్క్, కొత్వాల్ గూడలో డీఆర్ సీసీ (డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్), కంపోస్టు తయారీ ప్రక్రియను




కమీషనర్ బి.శరత్ చంద్ర పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రతి ఇంట్లో నుండి సేకరించి రోజువారి చెత్తలో వచ్చిన పొడి చెత్తను రీ-సైకిల్ చేసి రీ-యూస్ చేయాలని, తడి చెత్తతో కంపోస్టు తయారీ చేసి మొక్కలకు సేంద్రియ ఎరువుగా ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు నరేందర్, రాము, సిబ్బంది పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పని చేయాలి

### -రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పని చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పూలే-2025 ఉత్సవాల కమిటీ రాజేంద్రనగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్,



సోమవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఉత్సవాలకు అన్ని విధాలుగా సహాయక సహకారాలు ఉంటాయని ఘనంగా నిర్వహించాలని కమిటీకి ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు కే.కృష్ణమా చారి, మాజీ అధ్యక్షులు డి సత్యనారాయణ ముదిరాజ్, కర్ణం యాదయ్య ముదిరాజ్, అడికె అర్జున్, భంగి శ్రీను, మల్లికార్జున్ గౌడ్, ప్రస్తుత ఉత్సవాల అధ్యక్షులు బండారి శంకర్, ఉపాధ్యక్షులు నారామోని రాధకృష్ణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముదుమాల శ్రీకాంత్, కోశాధికారి పుంజ్జాల శ్రీనివాస్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ బాబు రావు, కొండల్ ముదిరాజ్, యాదన్న, శ్రీనివాస్ గౌడ్, రాపోలు సత్తయ్య, భీక్షపతి, జగదీష్, బోయ రమేష్, వేముల రమేష్, వెంకటేష్, మల్లేష్ చారి, మజ్జిగ నరసింహ యాదవ్, చెరుకుల రవి, మమీళ్లా మహేష్, పుస్తకాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో నషనర్ యాక్షన్ ఫర్ మేకనైస్డ్ శానిటేషన్ ఇకో సిస్టం

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** నేషనల్ సఫాయి కరంచారిస్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు నిర్వహిస్తున్న నషనర్ యాక్షన్ ఫర్ మేకనైస్డ్ శానిటేషన్ ఇకో-సిస్టం కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ సిబ్బందిని భాగస్వామ్యం చేస్తామని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర వెల్లడించారు. ఇకో సిస్టం కార్యక్రమంలో భాగంగా కమీషనర్ బి.శరత్ చంద్ర జన్ రోబోటిక్స్ వారితో కలిసి పీపీఈ




కిట్స్ ఉపయోగం, ఆయుష్మాన్ భారత్ కార్డ్, ఈ-కేవైసీ గురించి పారిశుధ్య సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ జీ.వెంకట్ రెడ్డి, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం అవగాహన ర్యాలీ

### చిల్కూర్ బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఔషధ అభివృద్ధిపై సెమినార్

**మొయినాబాద్ మార్చ్ 24 (వార్త వేదిక సూర్య):**
మండల పరిధిలోని అజీజ్ నగర్ గ్రామ సమీపంలో గల చిలుకూరు బాలాజి ఫార్మసీ కళాశాలలో వన్డే నేషనల్ సెమినార్ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాట్కో ఫర్మ వైస్ ప్రెసిడెంట్ జ్ఞాన్ దేవ్ సెమినార్కి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ఇలాంటి సెమినార్ నిర్వహిం చడం వల్ల విద్యార్థులకు అవగాహన కలుగుతుందని విద్యార్థులకు ఇండస్ట్రీలో ఎలాంటి సందేహాలు ఉన్న తెలుసుకునే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరికి ఒక గోల్ ఉండాలని కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని ఆయన అన్నారు చిల్కూర్ బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ సిపిసిపి ఆధ్వర్యంలో ఏ ఆర్ డి , ఎఫ్ ఆర్ డి, అభివృద్ధి: ఔషధ తయారీ శాస్త్రంపై ప్రభావం" అనే అంశంపై ఒక్కరోజు సెమినార్ను విజయవంతంగా నిర్వహించారు. నాట్కో ఫార్మా వైస్ ప్రెసిడెంట్ శ్రీ జి.జ్ఞానదేవ్ పరిశ్రమలో తాజా పరిణామాలు, వినూత్న ఆవిష్కరణలు, మరియు సవాళ్లపై విలువైన అవగాహన కల్పించారు. అదేవిధంగా, ప్రపంచ క్షయవ్యాధి టిబి దినోత్సవాన్ని పురస్కరించుకొని, కాలేజ్ విద్యార్థులు మరియు




సిబ్బంది తో అజీజ్ నగర్ లో క్షయవ్యాధి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీ ప్రణీత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని, క్షయవ్యాధి నివారణ మరియు చికిత్స పై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు ఈకార్యక్రమాన్ని కాలేజ్ యాజమాన్యం సంపూర్ణంగా మద్దతు ఉంటుందని చైర్మన్ శ్రీ పుల్లా రమేశ్ బాబు సెక్రటరీ శ్రీ మధుసూదన్ రెడ్డి వైస్ చైర్మన్ శ్రీ నరసింహ రెడ్డి విద్యార్థులలో పరిశ్రమపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. కాలేజ్ ప్రిన్సిపాల్ డా. చంద్రశేఖర రావు ముఖ్య అతిథులకు, యాజమాన్యానికి, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

సెమినార్ చివర్లో ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించారు అనంతరం నిర్వాహక కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

### -బీఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాల

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):**
మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నట్లు బీఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాల అన్నారు. అందులో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు వివరించారు. గతంలోనూ అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాభిప్రాయ సేకరణ దోహదపడిందని ఆయన వివరించారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పార్టీ తరపున బీఆర్ఎస్ పార్టీ మార్నింగ్ వాక్ ను అంజలీ గార్డెన్ వీధులలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. అందులో భాగంగా ల్యాంకో హిల్స్ నుండి ఎగుడు దిగుడు రహదారులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రేడియేల్ రోడ్ అసంపూర్తిగా ఉన్న కారణంగా ప్రధాన రహదారిగా మారడంతో ట్రాఫిక్ సమస్య జాస్తిగా ఉండి ప్రమాదాలకు తావిస్తుందని, అందువలన కొన్ని చోట్ల స్పీడ్ బ్రేకర్ అవసరం ఎంతైనా ఉందని



మొరపెట్టుకున్నారని తెలిపారు. ఈ రహదారి మధ్య మధ్యలో డ్రైనేజీ లైన్పై దెబ్బతిని ఎప్పుడు కుంచించుకుపోతుందో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియకుండా ఉందని, భయభ్రాంతులలో స్థానిక ప్రజలు తెలియజేశారు. కొన్ని ఇండ్లకు ఇప్పటికీ డ్రైనేజీ వ్యవస్థ లేదని వాపోయారని వివరించారు. త్రాగడానికి మంచినీరు సమయపాలన లేకుండా ఇష్టానుసారం అరగంట నుంచి 45 నిమిషాలు మాత్రమే రావడంతో నీటి ఎద్దడితో ఇబ్బందుల పాలవుతున్నట్లు వివరించారు. సమీపంలో ఉన్న ఈఐపీఎల్ రెడీ మిక్స్ ప్లాంట్ వల్ల వాయు కాలుష్యంతో దగ్గు దమ్ము భారీన పడి స్థానికులు నానా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకోవడం జరిగిందన్నారు. స్థానిక పిల్లలు, పెద్దలు వీధి కుక్కల భారీన పడి ఇబ్బంది పడుతున్నారనీ తమ దృష్టికి వచ్చిందన్నారు. తాము తెలుసుకున్న ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, అధికారులు సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, కిరణ్ యాలాల, సుమనళిని, బొడ్డు శ్రీధర్, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు పడకుండా పనులు చేపట్టాలి

### ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, మార్చ్ 24(వార్త వేదిక సూర్య):**
చంపాపేట డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ సోమవారం ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వాటర్ వర్క్స్ అధికారులచే కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు బస్తీవాసులు పలు సమస్యలను వివరించారు.

కాలనీ నూతన రోడ్ల నిర్మాణం కోసం రోడ్లు తవ్వరాని తెలిపారు. కానీ ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచాక రోడ్లు వేయాలని, ముందే రోడ్లు తవ్వడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కావున నూతన డ్రైన్స్ నిర్మాణం చేపట్టాక రోడ్లు వేయాలని కోరారు.

అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్లు గతంలో మంజూరు చేసినట్లు, కానీ ఇక్కడ డ్రైన్స్ వ్యవస్థ సరిగ్గా లేదని తెలిసి



తాత్కా లికంగా రోడ్డు నిర్మాణ పనులు నిలిపి వేసినట్లు తెలిపారు. నూతన డ్రైన్స్ నిర్మాణాలు చేశాక రోడ్లు వేద్దామని నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు. ఇప్పుడు ఉన్న ఎనిమిది ఇంచుల డ్రైన్స్ స్థానంలో పన్నెండు ఇంచుల డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని అలాగే మిగిలిన మూడు వీధిలలో ఎత్తుపల్లాలు సరిగ్గా చూసుకొని డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచాక నూతన రోడ్ల నిర్మాణం పనులు చేపడతామని తెలిపారు. అలాగే డ్రైన్స్ పనుల్లో ఒక వారం, పది రోజులు కొంతమేర ఇబ్బందులు జరుగుతాయి కావున కాలనీవాసులు అధికారులకు మీ యొక్క సహాయ, సహకారాలు అందించాలని కోరారు. రాబోయే రోజుల్లో శుభోదయ కాలనీవాసులకు డ్రైన్స్ పనుల్లో శాశ్వత పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు రమ్యభారతి, షబ్బీర్, శ్రీహరి, శ్రీనివాస్ మరియు పలువురు ప్రజాప్రతినిధులు, సీనియర్ భారస నాయకులు, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :**
మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేదంటే అసెంబ్లీని ముట్టడిస్తామని రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి పిలుపు మేరకు రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ఎదుట సోమవారం మున్సిపల్ సంఘం మండల కార్యదర్శి టి.ఆనంద్ అద్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మున్సిపల్ సంస్థలో అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల అందరికి ఉద్యోగ భద్రత లేదన్నారు. పర్మనెంట్ చేసేంతవరకు కార్మికులకు కనీస వేతనం రూ.26 వేల అమలు చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ అసెంబ్లీలో మున్సిపల్ కార్మికులకు ట్రెజరీ ద్వారా వేతనాలు అందించాలన్నారు. పండుగ, జాతీయ, సిఎల్ సెలవులు అమలు చేయాలన్నారు. మరణించిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అదేవిధంగా 60 సంవత్సరాలు పైబడిన, అనారోగ్యం పాలైన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు సంవత్సరానికి ఒకసారి కిట్టు ఇస్తున్నారని,



సంవత్సరానికి రెండుసార్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికల సమస్యలు పరిష్కరించకుంటే కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాటాలు ఉదృతం చేస్తామని అన్నారు. పోరాడితే పోయేదేమీ లేదు బానిక సంకెళ్లు తప్ప అని మండిపడ్డారు. పాలకులు ఎవరు వచ్చినా బడుగు, బలహీన వర్గాల సమస్యలు పరిష్కరించడంలో విఫలమవుతున్నారన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు.




ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం నాయకులు ఏ.రాజు, ఏ.సాయిలు, నరసింహ, శ్రీకాంత్, నరేష్, పెంటయ్య, అండాలు, కలమ్మ, శాంతమ్మ, మంగమ్మ, శివరాణి, లక్ష్మమ్మ, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# ఇంకుడుగుంతలతో నీటిని ఒడిసి పడదాం..

**చందానగర్, మార్చి24, వార్త వేదిక సూర్య:**
ప్రపంచ నీటి దినోత్సవ సందర్భంగా జలమండలి మరియు అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో జల సంరక్షణ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడమైనది .ఇందులో భాగంగా డివిజన్ 17 లో దీప్తి శ్రీ నగర్ కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీజీఎమ్ అమీరుద్దీన్ మాట్లాడుతూ 'ప్రతీ ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని కోరడమైనది. మేనేజర్ శిరీష మాట్లాడుతూ - మంచి నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రసిడెంట్ అశోక్ మాట్లాడుతూ నగరవాసులకు మంచి నీటిని సరఫరా చేయుటకు జలమండలి ఎంతోకృషి చేయడం జరుగుతుంది.

ఎండ కాలములో నీటి నీ పొదుపుగా వాడుకోవాలి మనము కొంత నీరు పొదుపు చేసినా ఆర్థిక ఇబ్బంది తగ్గుతుంది. కావున అందరు ఇంకుడు గుంతలు కట్టుకొని భూగర్భ జలాలు భూమీ లోనికి ఇంకించ వలసిందిగా కోరారు.

కాలనీ సొసైటీ ప్రెసిడెంట్ సీతారామయ్య మాట్లాడుతూ వర్షపు నీటిని భూగర్భములో పంపించి భూగర్భ జలాలు పెరుగుటకు సహకరించాలని కోరారు.
వాటర్ ఎయిడ్ పవన్ కుమార్ మాట్లాడుతూ గేటెడ్ కమ్యూనిటీ పార్క్స్ బహుళ అంతస్తుల భవనాలలో ఇంజక్షన్ బోర్ వెల్ నిర్మించు కొనే పద్ధతులను వివరించారు"

ఈ కార్యక్రమంలో కాలనీ మెంబెర్స్ మరియు జలమండలి సిబంది పాల్గొనరు అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ జలప్రతిజ్ఞ చేయించారు.

# హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాలో గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు పాల్గొని జయప్రదం చేయండి

**కొల్లూరి ఆంజనేయులు**

**సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్**

**సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు పిలుపు**




మోటకొండూరు/వార్త వేదిక సూర్య : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలని ప్రభుత్వ గ్రాంట్ ద్వారా వేతనాలు చెల్లించాలనిరేపటి రోజున హైదరాబాదు ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమానికి మండల వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు వెళ్తున్నామని ఈరోజు మోటకొండూరు మండల పరిషత్ అధికారి ఎమ్ ఈ వో చంద్రశేఖర్‌కి సిఐటీయూ ఆధ్వర్యంలో. వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈసందర్భంగా అనంతరం నిర్వహించినపారిశుద కార్మికుల సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరు ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పారిశుద్ధ పనులు చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించకుండారాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు చేసిందని గ్రామపంచాయతీ కార్మికులు 44 రోజులుసమ్మె చేస్తే సమ్మె శిబిరం వద్దకు వద్దకు వచ్చి మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలు తక్షణమే పరిష్కరించి కనీస వేతనం పెంచుతామని హామీ ఇచ్చింది కానీనేటికీ అమలు కాలేదని విమర్శించారుఒకవైపు మల్టీపర్పస్ వర్కర్ పేరుతో బలిదానాలు మరోవైపు 9 నెలలుగా జీతాలు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఇంకా ఎంతకాలం ఎంతమంది ప్రభుత్వ విధానాలకు బలికావాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ప్రభుత్వం ప్రకటించిన విధంగా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కేటగిరీలను యధావిధిగా కొనసాగించి కార్మికులకు సహకరించాలని

ఈ సంవత్సరం కాలంలో పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై సీఐటీయూ ఆధ్వర్యంలో అనేక ఆందోళన పోరాటాలు చేస్తున్న నేపథ్యంలో స్వయాన రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి స్పందించి పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లింపు ప్రక్రియలో జరుగుతున్న ఇబ్బందులకు శాశ్వతమైన పరిష్కారం చేపడతామని పంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా వలె గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి నుండి నేరుగా ప్రభుత్వమే కార్మికుల అకౌంట్లో వేతనాలు చెల్లిస్తామని ప్రకటించడం జరిగింది కాని మూడు నెలలు గడుస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి గారి ప్రకటన అమలుకు నోచుకోలేకపోవడంతో పంచాయతీ కార్మికులు తీవ్ర అసంపూర్తిలో ఉన్నారని అన్నారు ట్రెజరీలలో నిలిచిన ఆరు ఏడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గోసంగి పరమేశ్వర్ బోగారం వీరస్వామి బుగ్గ శ్రీశైలం మారబోయిన అశోక్ కందుల సుదర్శన్ బైరపాక సర్వయ్య కాసగల రవి బోట్ల గణేష్ భువనగిరి వెంకటేష్ వంగపల్లి బాబు బొట్లఅరుణ బొట్ల మైసయ్య వంగపెల్లి దయాకర్ వేల్పుల నరసింహయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలం

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు**

**జల్లెల పెంటయ్య**



రామన్నపేట, మార్చి 24(వార్తా వేదిక సూర్య): గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కరించడంలో విఫలం చెందిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు. రామన్నపేట పేట సమగ్ర అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారంపై ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర సోమవారం రెండో రోజుకు చేరుకుంది.ఇస్కిళ్ల, కక్కిరేణి, రంగమ్మగూడెం, ఎన్నారం, కుంకుడుపాముల, తుర్కపల్లి గ్రామాల్లో సిపిఎం పాదయాత్ర బృందం పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కక్కిరేణి గ్రామంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ గ్రామాల్లో అనేక ప్రజా సమస్యలు పేరుకుపోయాయని ప్రజా సమస్యల పట్ల పాలకుల నిర్లక్ష్యం దీనికి కారణం అన్నారు. ఇస్కిళ్ల, కక్కిరేణి మధ్య బిటి రోడ్డును పరిశీలించి గత 7 ఏండ్ల కింద వేసిన బిటి రోడ్డు మొత్తంధ్వంసమై గుంతలమయంగా మారిందన్నారు. రోడ్డు సరిగ్గా లేక బస్సులు కనీసం ఆటోలు లేని పరిస్థితి నెలకొన్నది. దీని మూలంగా అనేక మంది పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు. కక్కిరేణి గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నాసిరకంగా నిర్మించడంతో మెట్లు కూలిపోయి ప్రమాదంగా మారడంతో సిబ్బంది వాటర్ పెట్టడానికి బయపడుతున్నారు. అసీఫ్ నహర్ కాల్వపై 2017లో రెండు కోట్లతో నిర్మించిన వంతెన పూర్తి అయినా ప్రారంభం కాలేదు. మంచినీటి సమస్యపై అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు, గన్నెబోయిన విజయభాస్కర్,వేముల సైదులు,బోడిగే రజిత, గొరిగే సోములు, మేడి గణేష్,కొమ్ము అంజమ్మ, శానగొండ రాము,పాదయాత్ర సమన్వయకర్తలు వనం ఉపేందర్, కల్లూరి నగేష్, నీల అయిలయ్య, మెట్టు శ్రవణ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివకుమార్ ఈర్లపల్లి ముత్యాలు, పుట్టల ఉదయ్ కుమార్, పల్లె సత్యనారాయణ, జలపాల లక్ష్మణ్ ఇతరులు పాల్గొన్నారు.

# డాక్యుమెంట్ సెంటర్లలో ధరల పట్టికలు ఏర్పాటు చేయాలి: సీపీఎం డిమాండ్




మోత్కూరు మార్చి 24 వార్త (వార్త వేదిక సూర్య): మోత్కూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి, అక్రమాలకు తావులేకుండా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టికలు ప్రజలకు తెలిసేలా కార్యాలయాలలో, డాక్యుమెంట్ సెంటర్లలో బోర్డులు ఏర్పాటు చేయాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మోత్కూరులో విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. మోత్కూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అధిక వసూళ్లకు పాల్పడుతున్న అధికారులపై, డాక్యుమెంట్ రైటర్లపై విచారణ చేయాలన్నారు. జిల్లాలో ఏ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ధరల పట్టికలు లేకపోవడంతో డాక్యుమెంట్ రైటర్లు, కార్యాలయ సిబ్బంది కుమ్మక్కై ప్రభుత్వానికి చెల్లించవల్సిన రుసుం కంటే ఎక్కువగా ప్రజల వద్ద వసూలు చేస్తూ తమ ఇష్టానుసారంగా అక్రమాలకు పాల్పడుతున్నారని వెంకటనర్సు ఆరోపించారు. అవినీతికి పాల్పడే కార్యాలయ సిబ్బందిపై, వారికి సహకరించే డాక్యుమెంట్ రైటర్ల పై, అవినీతి నిరోధక శాఖ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తే కార్యాలయాల్లో అవినీతికి చెక్ పడే అవకాశం ఉంటుందన్నారు.

వేలాది రూపాయలు వేతనాలు తీసుకునే ప్రభుత్వ ఉద్యోగులు తమ వృత్తిలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ సామాన్య ప్రజానీకం నుండి లంచాలు తీసుకోవడం సిగ్గుచేటు అన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడే ఎంతటి వారైనా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, మెతుకు అంజయ్య, పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

**యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండల్ రావు**

**ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో స్థానిక ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం**

**సీసీ కెమెరాలు, సైబర్ నేరాలు, ఆన్లైన్ బెట్టింగ్, మూఢ నమ్మకాలు, తదితరు అంశాలపై ప్రజలకు అవగాహన**





మోటకొండూరు/వార్తా వేదిక సూర్య: నేరాలు తగ్గించడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమైందని యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండల్ రావు అన్నారు. మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో స్థానిక ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు, సైబర్ నేరాలు, మూఢనమ్మకాలు, దొంగతనాలు, చైన్స్ స్నాచింగ్, ఆన్లైన్ బెట్టింగ్ ,తదితర అంశాలపై గ్రామ ప్రజలకు, స్థానికులకు ,వాహనదారులకు, సోమవారం సాయంత్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరిగుట్ట రూరల్ రావు సీఐ కొండల్ రావు మాట్లాడుతూ నేరాలు తగ్గించడంలో సీసీ కెమెరాలు పాత్ర ఎంతో కీలకమైనది అన్నారు ,ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో, ప్రతి కాలనీలో ,కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నందుకు ఆయా గ్రామాల ప్రజలు కృషి చేయాలని సూచించారు. అలాగే ఎండాకాలంలో దొంగతనాలు పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, యువత బెట్టింగ్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ప్రజలంతా కూడా సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, కొత్త నెంబర్ నుంచి కాల్స్ చేసి ఓటీపీలు చెప్పమంటే చెప్పవద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. గ్రామాల్లో మూఢనమ్మకాలను ప్రోత్సహించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మధు, జాన్ రెడ్డి, గ్రామస్తులు, యువత ,వాహనదారులు తదితరులు పాల్గొన్నారు

# మదర్సా పాఠశాలకు 15 వేల విలువైన వంట సామగ్రి అందజేత



మోత్కూరు, మార్చి 24 ( వార్త వేదిక సూర్య): మోత్కూరు పట్టణంలోని నూర్ ఏ మసీదులో నిర్వహిస్తున్న మదర్సా పాఠశాలకు 15 వేల రూపాయల విలువైన వంట సామగ్రి ఆత్మకూరు (ఎం) మండలంలో రిటైర్ ఉపాధ్యాయులు పని చేసిన షంషీర్ ఆలీ తన కుమారుడు హాఫీజ్ సహకారంతో సోమవారం నాడు అందజేశారు. మదర్సా పాఠశాలలో చదువుతున్న అనాథ, పేద విద్యార్థులకు ఏ లాంటి ఇబ్బందులు కలగవద్దని ఆలోచనతో రంజాన్ పండుగ పురస్కరించుకొని ఈ వంట సామాగ్రిని ఉచితంగా అందజేసినట్టు దాత షంషీర్ అలీ తెలిపారు. పాఠశాలకు విలువైన వస్తువులు అందించిన దాతలకు ఆపాఠశాల కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మదర్సా పాఠశాల నిర్వాహకులు ఇమామ్ అరుణ్, రషీద్ మజీద్ కమిటీ అధ్యక్షులు ఇబ్రహీం ,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్, మజీద్ కమిటీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ సమీరుద్దీన్, ఉపాధ్యక్షుడు అమీర్, గౌరవ అధ్యక్షులు యం.డి మునీర్., కోశాధికారి ఖలీల్, కమిటీ సభ్యులు జానీ ,అలీముద్దీన్, సలీం తదితరులు పాల్గొన్నారు

# పాలడుగులో సి.సి.రోడ్లు ప్రారంభం

మోత్కూరు మార్చి 24 (వార్త వేదిక సూర్య): మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ సహకారంతో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు 10 లక్షల రూపాయలు గ్రామానికి మంజూరైయ్యారని ఆ గ్రామ మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య తెలిపారు. పాలడుగు గ్రామంలో ఈ నిధులతో సోమవారం నాడు సి.సి. రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.టి.సి అంతటి నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.






## వికలాంగులకు సముచిత స్థానం కల్పించాలి



బీబీనగర్,24 మార్చి(వార్తా వేదిక సూర్య): యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థాన బోర్డ్ డైరెక్టర్ లలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి అని వికలాంగుల విభాగం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొడుదల నరేష్ అన్నారు. సోమవారం మండల విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకి 5% రిజర్వేషన్ కల్పించిందన్నారు.

డైరెక్టర్ నియామకాల్లో ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వికలాంగులని గుర్తించి వారికి విద్యా ఉద్యోగాలతో పాటు రాజకీయ రిజర్వేషన్ అవకాశం కల్పించి నామినేట్ పదవులను కేటాయించాలన్నారు. దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో సరైన న్యాయం దక్కుతుందన్నారు.

## బాలాజీ స్టోన్ క్రషర్లపై చర్యలు తీసుకోవాలి

బొమ్మలరామారం, 24 మార్చి (వార్త వేదిక సూర్య): మర్యాల రెవెన్యూ పరిధిలో సరైన అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న బాలాజీ క్రషర్ మిషన్ పై అధికారుల చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్ అన్నారు. సోమవారం స్థానిక మండల తాసిల్దార్ శ్రీనివాసరావుకు బాలాజీ స్టోన్ క్రషర్‌పై చర్యలు



తీసుకోవాలని కోరుతూ మెమోరండం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరేనా అనుమతులు లేకుండా బ్లాస్టింగ్లు నిర్వహిస్తున్న బాలాజీ స్టోన్ క్రషర్ మిషన్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. మర్యాల, చౌదర్ పల్లి, నాయకుని తండా,మాచన్ పల్లి గ్రామాల ప్రజలు బ్లాస్టింగ్ దాటికి తట్టుకోలేకపోతున్నారన్నారు. స్థానికుల ఇల్లు పేలుళ్ల దాటికి ధ్వంసం అవుతున్నాయి అన్నారు . ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ ,బుజ్జి, వసంత లు ఉన్నారు .

## 26న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలి -సిపిఎం

గట్టుప్పల మార్చి 24.వార్త వేదిక సూర్య: గట్టుప్పల మండలంలోని గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 26న మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చెయ్యలని



సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు , వారు మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో ప్రజాసంస్థలను విస్మరించి గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడంతో గ్రామాలలో కనీస వసతులను ఏర్పాటు చేయకపోవడంతో గ్రామాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్ ఖమ్మం రాములు, కకునూరి నగేష్ టేకుమట్ల కృష్ణ కర్నాటి వెంకటేశం, పెద్దగాని నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 24-03-2025, సోమవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 18,61,839/-**

**శ్రీ స్వామి వారికి 1400 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 70,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,19,150/- |
| కైంకర్యములు | - | 2,200/- |
| సుప్రభాతం. | - | 5,800/- |
| బ్రేక్ దర్శనం. | - | 61,200/- |
| వ్రతాలు | - | 1,28,800/- |
| వాహన పూజలు | - | 11,300/- |
| VIP దర్శనం | - | 1,35,000/- |
| ప్రచారశాఖ | - | 18,700/- |
| పాతగుట్ట | - | 17,340/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,34,500/- |
| యాదఋషి నిలయం | - | 54,676/- |
| సువర్ణ పుష్పార్చన | - | 61,316/- |
| శివాలయం | - | 11,400/- |
| శాశ్వత పూజలు. | - | 30,000/- |
| పుష్కరణి | - | 700/- |
| ప్రసాదవిక్రయం | - | 8,60,160/- |
| లాకర్స్ | - | 400/- |
| అన్నదానం | - | 38,697/- |
| విమాన గోపురం | - | Nill/- |
| లీజెస్ | - | Nill/- |
| ఇతరములు | - | 500/- |






www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## ఇందిరపార్కు ధర్నా చౌక్‌కు వెళ్తున్న వి.ఆర్.ఏ వారసులు ముందస్తు అరెస్ట్

**మోత్కూరు మార్చి 24 (వార్త వేదిక సూర్య):** 61 సంవత్సరాల పైబడిన వి.ఆర్. ఏ. వారసులకు జీవో 81, 85 ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ వి.ఆర్. ఏ. వారసులను సోమవారంనాడు హైదరాబాద్ లోని ఇందిరపార్కు ధర్నా చౌక్ కు వెళ్తున్న వి.ఆర్.ఏ.వారసులను మోత్కూరు పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.అరెస్ట్ అయిన వారిలో బత్తిని రవికిషోర్ ,జక్కుల ఎల్లయ్య, గొడుగు మత్స్య గిరి, అంబటి ఎల్లేష్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణిలో రెవిన్యూ శాఖ ఫిర్యాదులే అధికం

### - దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 24(వార్త వేదిక సూర్య):** సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి లో అధికంగా రెవిన్యూ శాఖ పిర్యాదులే వచ్చాయి. వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అర్జీలను స్వీకరించారు. మొత్తం 57అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండాఎప్పటికప్పుడు పరిశీలించి



పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 43, మున్సిపాలిటీ 3, జిల్లా పంచాయతీ శాఖ 3, గ్రామీణాభివృద్ధి శాఖ 2, దేవాదాయ శాఖ, సంక్షేమ, లేబర్, వ్యవసాయ, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ లకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మోత్కూరు, మార్చి 24 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల 2005 -06 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం నాడు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు 20 ఏళ్ల కిందట చదువుకున్న పాఠశాలలో అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.పాఠశాలలో ఆటలు, ఆడుతూ ,పాటలు



పాడుతూ నృత్య ప్రదర్శనలు చేశారు. అప్పటి విద్య బోధన చేసిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల అప్పటి ప్రధానోపాధ్యాయులు దాసరి యాదయ్య ఉపాధ్యాయులు వై నర్సిరెడ్డి, సత్యనారాయణ, వై రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ బాలరాజు, మాజీ సర్పంచ్ శాతవాశి అంజయ్య విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారులను సన్మానించిన పూర్వ విఆర్ఓ, వీఆర్ఏలు

**ఆలేరు/వార్తా వేధిక సూర్య:** పూర్వ విఆర్ఓలను ,పూర్వ వీఆర్ఏలను రెవెన్యూ శాఖలోకి తీసుకురావడానికి ఎంతో కృషిచేసిన మరియు రెవెన్యూ శాఖకి పూర్వ వైభవం తీసుకు వస్తున్న తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి కి డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రామకృష్ణకి ,తెలంగాణ తహసిల్దార్స్



అసోసియేషన్ అధ్యక్షులు రాములు యాదాద్రి భువనగిరి జిల్లా పూర్వ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తరపున మన యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదం ఇచ్చి చిరు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికి ఉపేంద్ర రావు, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నరసింహులు గ,మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే శ్రీనివాస్ , యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు శ్రీశైలం, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మహిళా విభాగం మోటకొండూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బొడిగే శాంతమ్మ, పులి అలివేల

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మహిళా విభాగం మోటకొండూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మండలంలోని ముత్తిరెడిగూడెం గ్రామానికి చెందిన బొడిగే శాంతమ్మ, పులి అలివేల నియామకం అయ్యారు.ఈ మేరకు జిల్లా అధ్యక్షురాలు పంజాల విజయ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల మాధవి గౌడ్ వారికి నియామకం పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం మహిళా విభాగం మోటకొండూరు మండల అధ్యక్షురాలు బోడిగే శాంతమ్మ,మండల ప్రధాన కార్యదర్శి పులి అలివేల మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని



గౌడ మహిళల అభివృద్ధి కోసం పాటు పడుతూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తే వారిని చైతన్య పరుస్తామని తెలిపారు.ఎన్నికైన వారికి గ్రామస్తులు, మహిళలు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## వి.ఆర్.ఏ.వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

### పూర్వ వి.ఆర్.ఏ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి వీరన్న

**మోత్కూరు, మార్చి 24 (వార్త వేదిక సూర్య):** 61 ఏళ్ల పైబడిన వీ.ఆర్.ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని పూర్వ వి.ఆర్.ఏ రాష్ట్ర అధ్యక్షులు దాసరి వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో ఏ సమస్య ఉన్న ముందుండేది. వి.ఆర్.ఏ.లేనని అన్నారు. చాలీచాలని వేతనాలతో ఏళ్ల తరబడి గ్రామాలలో ప్రతి సమస్యను అధికారులకు దృష్టికి పోయి సమస్యలను పరిష్కరించే దిశగా వి.ఆర్.ఏ లు కృషి చేస్తున్నారని అన్నారు. వి.ఆర్.ఏ.ల సమస్యల పరిష్కారం కోసం గత 10 ఏళ్లలో అనేక ఉద్యమాలు చేశామని.. తమ డిమాండ్ లో భాగంగా గత ఏడాది వి.ఆర్.ఏ.ల వారసులకు ఉద్యోగాలకు కల్పించాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకపోగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం ఏర్పడగానే వి.ఆర్.



ఏ.వారసులకు ఉద్యోగాల అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చినట్లు వీరన్న తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో వి.ఆర్.ఏ.లపై సానుకూలంగా స్పందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.



## ఘనంగా శ్రీ తిరుమలనాథ స్వామి కళ్యాణ వేడుక



**బొమ్మలరామారం, 24మార్చి(వార్తా వేదిక సూర్య) :** మండలంలోని చీకటిమామిడి శ్రీ తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సోమవారం నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ ఊరేగింపును ఘనంగా చేపట్టారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవానికి మండలంతోపాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణాల మధ్యన కళ్యాణ వేడుక మహోత్సంగా సాగింది. కార్యక్రమంలో దేవాలయ కమిటీ నిర్వాహకులు, మండల ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న బొడ్డు బాబురావుకి సన్మానం

**రామన్నపేట, మార్చి 24 (వార్త వేదిక సూర్య):** భారతదేశ రాజధాని ఢిల్లీలో సోమవారం జరిగిన ఆది లీల , ఫౌండేషన్ వారి ,సారథ్యంలో, భారతీయ ఎక్సలెన్స్ ఫర్ ఉగాది సెలబ్రేషన్స్‌లో జాతీయ డాక్టరేట్స్‌కు అంతర్జాతీయ భారత రాజధాని ఢిల్లీలోని, రాజా రామ్మోహన్‌రాయ్ ఆడిటోరియంలో డాక్టరేట్స్, కు జరిగిన సన్మాన సభలో తెలంగాణ, నల్లగొండ జిల్లా చిట్యాల, వాస్తవ్యుడు, డాక్టరేట్ శ్రీ బొడ్డు బాబురావుకి, ఆది లీల ఫౌండేషన్స్ వారి ఆధ్వర్యంలో, ఆదిలీల ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫౌండేషన్ అధినేత ఆదినారాయణరావు, రిటైర్డ్ ,ఐఏఎస్, మరియు తెలంగాణ బీసీ చైర్మన్ డాక్టర్ , ఓ కులాభరణం కృష్ణ మోహన్ రావు, మరియు, మాజీ చీఫ్ సెక్రటరీ అశోక్ కుమార్ ఐఏఎస్, మరియు



నేషనల్ ఐఏఎస్ ఐపీఎస్, అధికారులు, ఏడు రాష్ట్రాల నుంచి వచ్చిన డాక్టరేట్లు, ప్రముఖ రాజకీయ నాయకుల, చేతుల మీదుగా సత్కారం అందుకోవటం జరిగింది.




## క్షయ రహిత గ్రామంగా మాటూరు

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** మోటకొండూరు మండల పరిధిలోని మాటూరి గ్రామమును క్షయ రహిత గ్రామముగా ప్రకటించారు.

కలెక్టరేట్లో నిర్వహించిన జాతీయ క్షయ నివారణ కార్యక్రమం 2024లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్ గ్రామపంచాయతీకి సర్టిఫికెట్ ఇవ్వడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు..ప్రతి గ్రామం కూడా క్షయ రహిత గ్రామం కోసం గ్రామ ప్రజలం దరితోపాటు, వైద్య సిబ్బంది,పాలనానధికారులు, పారిశుద్ధ సిబ్బంది అందరూ సహకరిస్తే ఇది అన్ని గ్రామాలకు సాధ్యమవుతుందని.. మండల వైద్యాధి కారి డాక్టర్ విజయ్ తెలిపారు..

## సమాజ సేవలో డాక్టరేట్ అందుకున్న రుద్రాల

**రామన్నపేట:మార్చి 24(వార్తా వేదిక సూర్య)**

సమాజ సేవ చేస్తూ సమాజంలో విశిష్ట సేవలు అందించినందుకు గాను యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్, గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ జర్మనీ వారు 2025 గాను రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రుద్రాల స్వామి మాదిగకు డాక్టరేట్ పట్టాకు ఎంపిక చేసారు. ఈమేరకు ఈనెల 23న ఆదివారం పాండిచ్చేరిలో జరిగిన కార్యక్రమంలో



డాక్టరేట్ పట్టాను మైసూర్ విభ ఎడ్యుకేషన్ ఇన్స్ ట్యూట్ అంబికా నజరత్ ప్రెసిడెంట్ దుర్గానిధి స్టాలిన్, గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ జార్జ్ ఫ్రెయండ్ పీటర్ లు అందించారు. డాక్టరేట్ పట్టా అందుకున్నందుకు గాను స్వామిని పలువురు ప్రశంసించారు.

## జలమే జీవం - నీటిని ఆదా చేద్దాం

**లింగంపల్లి, మార్చి24, వార్త వేదిక సూర్య:**

ప్రపంచ నీటి దినోత్సవ సందర్భంగా జలమండలి మరియు అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో జల సంరక్షణ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడమైనది .ఇందులో భాగంగా డివిజన్ 17 లో లింగంపల్లి గవర్నమెంట్ స్కూల్ లో మంచి నీటి పొదుపు మరియు నీటి వృధా కాకుండా కృషి చేయాలనీ విద్యార్థులకు తెలియ జేస్తు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రసిడెంట్ మాట్లాడుతూ నగరవాసులకు మంచి నీటిని సరఫరా చేయుటకు జలమండలి ఎంతో కృషి చేయడం జరుగుతుంది. ఎండ కాలములో నీటి నీ పొదుపుగా వాడుకోవాలి



మనము కొంత నీరు పొదుపు చేసినా ఆర్థిక ఇబ్బంది తగ్గుతుంది. కావున అందరు ఇంకుడు గుంతలు కట్టుకొని భూగర్భ జలాలు భూమీలోనికి ఇంకించ వలసిందిగా కోరుకుంటున్నాను హెచ్ ఎం భూమయ్య "మాట్లాడుతు మంచినీటినీ వృధా కాకుండా వారి ఇంటినుండి అలవార్చు కోవాలని పిల్లలకు సూచించారు " వాటర్ ఎయిడ్ సంస్థ నుండి అబ్రహం జల ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రములో పవన్ కుమార్. విజయ రేఖ. టీచర్లు సుబ్బాలక్ష్మి శ్రేలేఖ స్వాతి జగన్ రేణుక దేవి శ్రీనివాస్ విలెజ్ కమిటీ చైర్మన్. పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల పర్యటన

**సికింద్రాబాద్ మార్చి 24(వార్త వేదిక సూర్య):**

సీతాఫల్మండి డివిజన్ పలు ప్రాంతాల్లో సోమవారం స్థానిక కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల వివిధ అధికారులతో కలిసి పర్యటించారు. మెదిబావి లోని మంచినీరు రావడం లేదని స్థానికుల ఫిర్యాదు మేరకు ఆ ప్రాంతంలో పరిశీలించారు సమస్య అడిగి తెలుసుకున్నారు వెంటనే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్ కు డివిజన్ లో రిపేర్ లో ఉన్న బోర్స్ ను,హ్యాండ్ బోర్లను బాగు చేయాలని మేనేజర్ గారికి లేఖను



అందించారు. అనంతరం బ్రాహ్మణ బస్తీ,కింది బస్తీ,రామాలయం విధి ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని ఫిర్యాదులు అండగా వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్ తో కలిసి క్షేత్ర స్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా పని చేయాలని కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల అధికారులకు సూచించారు. ఎండాకాలం దృష్టిలో పెట్టుకోని నీటి కొరత లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్, బిఆర్ఎస్ నాయకులు దుర్గ ప్రసాద్,ఎర్ర జ్యోతి,స్థానికులు, తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ వర్సిటీ సిబ్బంది ఏడవ వేతన సవరణ సంఘం అరియర్స్‌ను విడుదల చేయాలి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన సిబ్బందికి కేంద్రం నుంచి రావలసిన ఏడవ వేతన సవరణ సంఘం అరియర్స్ ను విడుదల చేయాలని వర్సిటీ బోధన సిబ్బంది కోరారు.ఈ మేరకు సోమవారం పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నాయకత్వంలో పార్లమెంట్ సభ్యుల ప్రతినిధి బృందం, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ వర్సిటీ బోధన సిబ్బంది



యొక్క ఏడవ వేతన సవరణ సంఘం అరియర్స్ విషయంలో సహకరించమని వారికి కేంద్రం నుంచి రావలసిన 17.5 కోట్ల రూపాయలను సెంట్రల్ గ్రాంట్ రిలీజ్ చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం వినతి పత్రాన్ని కూడా జతచేసి ఆర్థిక శాఖ మంత్రికి వినతి పత్రాన్ని ఇచ్చామన్నారు. ఈటెల రాజేందర్ తో పాటు ఇతర పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, నగేష్ కూడా ఆర్థిక శాఖ మంత్రిని కలిసి విన్నవించారు. యూనివర్సిటీ బోధన సిబ్బందికి, సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఈపీఆర్ సి ఆరియర్స్ సెంట్రల్ గ్రాంట్ విషయంలో చొరవ తీసుకున్నందుకు ఈటల రాజేందర్ కు, ఇతర పార్లమెంట్ సభ్యులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం కృతజ్ఞతలు తెలిపారు.




# దేవరకొండ ఖిల్లా పర్యాటక కేంద్రం చేయడానికి కృషి చేయండి

### దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్‌కి వినతి పత్రం అందజేత

### దేవరకొండ ఖిల్లాగుట్ట పరిరక్షణ జేఏసీ చైర్మన్ వినోద్ నాయక్

**దేవరకొండ, మార్చి 24(వార్త వేదిక సూర్య):** దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ సోమవారం రోజున హైదరాబాద్ లోని నివాసంలో కలిసి దేవరకొండ ఖిల్లా



అభివృద్ధికై గతంలో అసెంబ్లీలో సభాపతి లో దృష్టికి తీసుకెళ్లినందుకు వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసరు గుప్తనిధుల దొంగలు ఆకతాయిల వల్ల 13,14 శతాబ్దాల నాటి దేవరకొండ ఖిల్లా శిథిలావస్థకు చేరుకుంటుంది దేవరకొండ ఖిల్లా పర్యాటక కేంద్రంగా చేయడానికి కృషి చేయాలని, 100 కోట్ల నిధులతో అభివృద్ధి చేయాలని గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లో గా తెలుగు అకాడమీ పుస్తకంలో మొదటి పేజీలో పూర్ణకుంభం ఉండడాన్ని గుర్తుచేయడం జరిగింది బాలునాయక్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులు పర్యాటక మంత్రి కి దృష్టికి తీసుకెళ్తారని హామీ ఇవ్వడం జరిగింది త్వరలోనే విద్యార్థి సంఘ నాయకులు , యువజన సంఘ నాయకులు,కుల సంఘాల నాయకులతో కలిసి పోరాటం చేస్తానని దేవరకొండ ఖిల్లాగుట్ట పరిరక్షణ జేఏసీ చైర్మన్ రమావత్ వినోద్ నాయక్ తెలియజేయడం జరిగింది.

# నేనావత్ పాండు నాయక్ మృతి బాధాకరం

### బి ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్

**దేవరకొండ, మార్చి 24(వార్త వేదిక సూర్య):** దేవరకొండ మండలం లోని గన్యానాయక్ తండా గ్రామంలోని సీతారాం తండా కు చెందిన నేనావత్ పాండు నాయక్ మృతి చాల బాధాకరం అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులూ నేనావత్ కిషన్ నాయక్ అన్నారు నేనావత్





పాండు నాయక్ మృత దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించి వారి కుటుంబ సబ్యులకు 20,000 వేల రూపాయలు అందజేశారు
పాండు నాయక్ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు అనంతరం పాండు నాయక్ అంతిమ యాత్ర లో పాడే మోశారు .ఆయన వెంట పలువురు నాయకులూ పాల్గొన్నారు

# ఎమ్మెల్సీకి జర్నలిస్టుల సన్మానం

**మిర్యాలగూడ మార్చి 25 (వార్త వేదిక సూర్య):** ఎంఎల్ఏ కోటాలో ఎంఎల్సి గా ఎన్నికై సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన కేతవత్ శంకర్ నాయక్ ను మిర్యాలగూడ జర్నలిస్టు సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా




జర్నలిస్టు సంఘం నాయకులు ఖాజా హామీదొద్దిన్, యండి ఆస్లాం,కలిమెల నాగయ్యలు మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ ఎంఎల్సిగా ఎన్నిక కావడం హర్షనీయమని తెలిపారు.శంకర్ నాయక్ రానున్న రోజుల్లో మరిన్ని పదవులు పొందాలని సూచించారు.శంకర్ నాయక్ ఎంఎల్సిగా ఎంపిక కావడంతో మిర్యాలగూడ నియోజకవర్గం అభివృద్ధిలో ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు యాదగిరి, మంద సైదులు,అశోక్,రమేష్ బాబు,రాజారాం,వెంకట్ తదితరులు ఉన్నారు.

# అత్యంత వైభవంగా గుండ్రాంపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**చిట్యాల రూరల్, మార్చి 24,(వార్తా వేదిక సూర్య):**

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని పురాతన శ్రీ రామలింగేశ్వర స్వామి గుట్ట వద్ద ప్రతి సంవత్సరం నిర్వహించే బ్రహ్మోత్సవాలు భాగంగా శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణం సోమవారం రాత్రి 12 గంటలకు భక్తిశ్రద్ధలతో కమనీయంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆలయ అర్చకులు రాగిచెడు జయంత్ శర్మ ఆధ్వర్యంలో పార్వతీ పరమేశ్వర కళ్యాణం నిర్వహించడం జరిగింది ఈ కళ్యాణానికి చుట్టుపక్క గ్రామాల ప్రజలు ప్రముఖులు హాజరై స్వామి వారి యొక్క కల్యాణాన్ని వీక్షించి ధన్యులయ్యారు. అతి సుందరంగా అలంకరించిన కళావేదికలో పార్వతీ పరమేశ్వరుల



కళ్యాణాన్ని నిర్వహించి. తదనంతరం స్వామివారిని చిన్న రథోత్సవం కార్యక్రమంలో నిర్వహించి భక్తులు తెచ్చిన తలంబ్రాలను స్వామివారికి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులతో పాటు భజన మండలి సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# తాటికోల్‌లో ఇసుక టాక్స్‌ని నిలిపివేయాలని కలెక్టర్‌కి వినతిపత్రం అందజేత

### స్పందించిన మైనింగ్ ఏ డి, వెంటనే నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ

**దేవరకొండ, మార్చి 24(వార్త వేదిక సూర్య):** దేవరకొండ మండలంలోని తాటికోల్ గ్రామంలో సండ్ టాక్స్‌ని నిలిపివేయాలని గ్రామ పెద్దల సమక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు.

వినతిపత్రం పరిశీలించి టి ఎస్ ఎం డి నల్లగొండ ఏడి జాకోబ్ వెంటనే స్పందించి సండ్ టాక్స్‌ని నిలిపివేయాలని ఉత్తర్వులు జరిచేశారు..ఈ సందర్భంగా ఏ డి జాకోబ్ దరఖాస్తుదారులతో మాట్లాడారు.. అక్రమ ఇసుకను కాపాడే బాధ్యత గ్రామ ప్రజలదేనని అన్నారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ తాటికొల్ గ్రామ సహజవనరు అయిన ఇసుకను ప్రభుత్వం వారు Sand Taxకు అనుమతి ఇవ్వడం జరిగినది. ఇట్టి ఇసుకను తీయడం వలన భూగర్భజలాలు తగ్గి త్రాగునీరు, సాగునీరు కొరత ఏర్పడుతుంది. గ్రామములో సుమారు ఏడు వేల జనాభా కలదు. ఈ జనాభాలో దాదాపు 1000 మంది వాగులో ఉన్న బోర్ వాటర్ ద్వారా 500 ఎకరాలు సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నారు. అదేవిదముగా వాగులో వున్నా ఎనిమిది బోర్ల ద్వారా గ్రామ ప్రజలు త్రాగడానికి, ఇతర అవసరాలకు నీటిని పొందుతున్నాము. Sand Tax ఆన్ లైన్ చేయడం ద్వారా త్రాగునీటికి కొరత ఏర్పడుతుంది. గతంలో కూడా ఇలాంటివి చేయగా తమరికి ఫిర్యాదు చేసినాము. ఫిర్యాదును పరిశీలించి, ఇసుక అక్రమ రవాణాలను నిలిపివేయాలని ఆర్డర్ చేసి ఉన్నారు. ప్రస్తుతం మరల %ఖుఅఉ ఖుఇ% ఆన్ లైన్ ను వెబ్ సైట్ నందు పొందు పరచడం





జరిగినది. ఇట్టి విషయము గ్రామస్తులకు గాని, గ్రామ పంచాయితీకి గాని ఎలాంటి సమాచారం లేకుండా, గ్రామ కార్యదర్శి ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇవ్వడం జరిగినది. ఇసుక ఆన్లైన్ కావడం వలన భూగర్భ జలాలు ఇంకిపోయి, త్రాగునీటి సమస్య తీవ్రస్థాయికి చేరుకొని కరువు పరిస్థితులు ఏర్పడడం జరుగుతుంది.. ఈ సందర్భంగా మా అభ్యర్థనను స్వీకరించి వెంటనే sand tax ను రద్దు చేయాలనీ కోరారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మరుపాకుల నారయ్య, బొడ్డు లక్ష్మయ్య, జూలూరు రేణు గౌడ్,బొడ్డు గోపాల్ గౌడ్, పబ్బు సైదులు,దమ్మోజు కనకచారి,పల్ల కాటం గౌడ్,పాలకూర్ల బాలయ్య, చల్లమల అంజయ్య, విజయ్,ఎరుకల బాలరాజ్, ఎరుకల అశోక్, మరుపాకుల సురేష్,హన్మంత్ మధు,జూలూరు ఆంజనేయులు,జూలూరు ముత్యాలు, జూలూరు ధనరాజ్, పల్ల అంజి,జూలూరు రాకేష్,గిరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# రూ.2లక్షల రుణమాఫీ రైతులందరికీ వర్తింపజేసి హామీని నిలబెట్టుకోవాలి

### రైతు సంఘం నాయకుడు భీమిడి చిన్న వెంకటరెడ్డి

**చిట్యాల రూరల్, మార్చి 24,(వార్తా వేదిక సూర్య):**

రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ. 2లక్షల రుణమాఫీని రైతులందరికీ వర్తింపజేసి మాట నిలబెట్టుకోవాలని గుండ్రాంపల్లి రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు, సింగిల్విండో మాజీ డైరెక్టర్ భీమిడి చిన్నవెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తో రాష్ట్రంలో పూర్తిస్థాయిలో రూ.2 లక్షల రుణమాఫీ చేశామని, రూ.2లక్షలకు మించి రుణమాఫీ చేయలేమని స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. స్వయంగా మంత్రి ఇటీవల రెండు లక్షలు పైన ఉన్న రైతులకు కూడా రుణమాఫీని వర్తింపజేస్తామని, రెండు లక్షలు ప్రభుత్వం చెల్లిస్తుందని మిగిలిన మొత్తాన్ని బ్యాంకులకు చెల్లించాలని ప్రకటించారని ఆయన గుర్తుచేశారు. మంత్రి మాట విని అనేకమంది రైతులు రెండు లక్షలపైన ఉన్న మొత్తాన్ని బ్యాంకులకు చెల్లించారని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు రూ. 2లక్షలకు మించి రుణమాఫీ చేయలేమంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. రైతులు నష్టాల ఊబిలో కూరుకుని అప్పులపాల య్యారని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు రుణమాఫీ 50 శాతం మందికి చేసి అందరికీ



చేశామని ప్రకటనలు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం హామీలను విస్మరిస్తున్న కారణంగా నమ్మకం లేక రుణాలు తీసుకున్న రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఆత్మహత్యలు నివారించాలంటే ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు పూర్తి స్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేసి మాట నిలుపుకోవాలని, రైతు భరోసాను వారి ఖాతాల్లో వెంటనే జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భక్తుల నరసింహ గౌడ్ . గ్రామ ప్రధానకార్యదర్శి బుస్సు వరప్రసాద్. రైతు సంఘం నాయకులు బత్తుల వెంకటేశం పాల్గొన్నారు.

# నల్గొండ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

### 6 గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం

### భూమిలేని పేదలు పట్టణాల్లో ఉంటే పేదలు కారా ??

### పట్టణ పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేస్తూ సంవత్సరానికి 12000 రూపాయలు ఇవ్వాలి

### ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు

**నల్లగొండ టౌన్, మార్చి 24 (వార్తా వేదిక సూర్య)**

ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆరోపించారు. సోమవారం సిపిఎం పట్టణ పేదల సంఘం ఆధ్వర్యంలో నల్గొండ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆర్భాటంగా ప్రజలకు 6 గ్యారంటీ ల పేరుతో పథకాలు వాగ్దానాలు చేసి అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా 12 వేల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేసి గ్రామీణ ప్రాంతాల్లో అనేక కొర్రీలు పెట్టి ఇవ్వడం లేదని అన్నారు. భూమిలేని పేదలు పట్టణాల్లో ఉంటే పేదలు కారా అని ప్రశ్నించారు. పట్టణ పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేస్తూ సంవత్సరానికి 12000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గ్రామాల్లో భూములు లేక ఉపాధి కరువై పట్టణ ప్రాంతాలకు వలసలు వచ్చి అడ్డా కూలీలుగా జీవనోపాధి పొందుతున్న పేదలకు ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేసి జీవనోపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం పోరుబాట




కార్యక్రమంలో భాగంగా నల్గొండ పట్టణంలో సిపిఎం పలు బృందాలుగా వార్డుల లో సర్వే చేసిన సందర్భంలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవు తున్నారని అన్నారు. అనేక సంవత్సరాలుగా కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకొని ఎదురుచూస్తున్నారని కొత్త పెన్షన్లు వెంటనే ఇవ్వాలని ,ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు.

### అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి స్వాధీనపరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం డిమాండ్ చేశారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం మాట్లాడుతూ.. నల్గొండ పట్టణంలో విలీన పంచాయితీలలో మరియు పానగల్లు, పెద్ద బండ ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం లేదని, వార్డు కార్యాలయాలకు వెళ్లడానికి లింకు



రోడ్లు లేవని, నేటికీ కొన్ని ప్రాంతాలకు మంచినీటి సౌకర్యం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. పట్టణంలో కతాల గూడెం,పెద్దబండ, పానగల్లు, చర్లపల్లి తదితర స్మశాన వాటిక లకు ప్రహరీ గోడలు లేక ఆక్రమణలకు గురవుతున్నాయని, వాటికి వెంటనే ప్రహరీ గోడలు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం సూపర్డెంట్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసారు. పట్టణ పేదల సంఘం కన్వీనర్ దండంపల్లి సత్తయ్య, అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహా , దండెంపల్లి సరోజ, మైల యాదయ్య, కోట్ల అశోక్ రెడ్డి, గాదె నరసింహ ,భూతం అరుణ, ఊట్కూరు మధుసూదన్ రెడ్డి, ఆకిటి లింగమ్మ, పట్టణ పేదల సంఘం కమిటీ సభ్యులు మిరియాల శ్రీవాణి ,సునీత, ఎల్లమ్మ నాగరాజు శ్రీను కుమార్ నరసమ్మ లక్ష్మమ్మ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

### ఎండిన పంట పొలాలకు ఎకరానికి 30 వేల రూపాయలు ఇవ్వాలి

**నల్లగొండ టౌన్, మార్చి 24 (వార్తా వేదిక సూర్య):**

ఇటీవల కాలంలో నీటి ఎద్దడికి నల్గొండ మండలంలో సుమారు 2003 ఎకరాలు వరి పంట ఎండిపోయిందని ఎకరాకు 30 వేల రూపాయలు ఇవ్వాలని,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. సోమవారం సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా నల్లగొండ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ ఎమ్మార్వో తన్వితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ.. 10 సంవత్సరాలుగా గ్రామాలలో రేషన్ కార్డులు అందలేదని రేషన్ కార్డు లేకపోవడం వలన సంక్షేమ పథకాలు పేదలకు అందడం లేదని అన్నారు. పెన్షన్లు రూపాయలు2000/- నుంచి 4 వేలకు పెంచుతామనే మాట బూటకమని అన్నారు. అదేవిధంగా రైతుబంధు రైతు రుణమాఫీ ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం గా ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్నారెడ్డి గూడెం, దోమలపల్లి గ్రామాలలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి కూలిపోయే దశకు చేరాయని, పంపిణీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి వెంటనే అర్హులైన పేదలకు ఇండ్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అప్పాజీపేట, బుద్ధారం ఇతర గ్రామాలలో ప్రభుత్వం ఇండ్లకు కొనుగోలు చేసిన భూమిని పేదలకు పంచాలని, గ్రామాలలో



తీవ్రమైన సమస్యలు నెలకొన్నాయని, వాటి పరిష్కారానికి అధికారులు కనీసం స్పందన లేదని తెలిపారు.రోడ్లు, మురికి కాలువలు ఇతర ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు. నలగొండ మండల పరిధిలోని చందనపల్లి గ్రామానికి శాపంగా మారిన చెత్త డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలని కోరారు. ప్రజా సమస్యలపై ఈ నెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం




ముందు పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, కొండ వెంకన్న, జిల్లా అంజయ్య, బొల్లు రవీందర్ కుమార్, గోలి నరసింహ, కట్ట అంజయ్య, ముక్కామల యాదయ్య, రాములు, చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

### దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ మార్చ్ 24(వార్తా వేదిక సూర్య):**

ప్రతి ఒక్కరు ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలని దేవరకొండ మాజీ శాసన సభ్యులు, నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు సోమవారం చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి బ్రహ్మోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వంలో ఆలయాలకు మహర్దశ వచ్చిందని ఆయన అన్నారు.



సనాతన హిందూ ధర్మరక్ష పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ విశేష కృషి చేసారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం,పునర్నిర్మాణం కోసం బిఆర్ఎస్ సర్కారు కృషి చేసిందన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,కుర్మేడు గ్రామ మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్,కుర్మేడు పి.ఏ.సి.యస్ డైరెక్టర్ అండేకార్ అశోక్,చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిఆర్ఎస్ నాయకులు ఉజ్జిని విద్య సాగర్ రావు,దండేటికార్ ప్రసాద్,యాసాని రాజవర్ధన్ రెడ్డి,నాదిరి శ్రీశైలం,బాదేపల్లి పులిరాజు గౌడ్,ఆకుతోట నర్సింహా,సిమర్ల శ్రీను యాదవ్,ఆరెకంటి మురళి,పందుల సత్తయ్య,కుంభం రామకృష్ణ, రవి, బొడ్డు శివ,సమీర్, సందీప్,ఇంద్రకంటి మహేష్,కుర్మేటి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**చౌటుప్పల్, మార్చి24, (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డు లో ఉన్న శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో సోమవారం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ అలివేలు మంగ, పద్మావతి దేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సుప్రభాతం, గణపతి పూజ, శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష పంచామృత అభిషేకం, సహస్రనామ పుష్పార్చన కార్యక్రమం, ద్వజారోహణం, హెూమం కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాలలో దేవాలయ కమిటీ అధ్యక్షులు నాగిళ్ళ రామచంద్రం, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, ఊదరి శ్యామ్, ఎలకరాజు నాగరాజు, చింతల ప్రభాకర్ రెడ్డి, కాసుగు శేఖర్ ముదిరాజ్, బత్తుల శ్రీశైలం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, చిక్క నరసింహ, బాల్యం వెంకటాచలపతి, కాసుల వెంకటేశం, నాంపల్లి శ్రీనివాస్, ఉష్కాగుల శ్రీనివాస్, ఆరుట్ల లింగస్వామి, ఉదరి యాదయ్య, నల్ల గణేష్, బడుగు పద్మ, ఉయ్యాల పల్లవి, ఊదరి మారయ్య తో పాటు పుర ప్రముఖులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి ఉన్నత పాఠశాలలో నూతన వంట సామగ్రి అందజేత

**- ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ సహకారంతో**

**తుర్కపల్లి, (వార్త వేదిక సూర్య):** బీర్ల ఐలయ్య సహకారంతో తుర్కపల్లి మండలంలోని ఇబ్రాహీంపూర్ గ్రామ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే నూతన వంట సామగ్రినీ



అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వల్లపు లక్ష్మణ్, ఉపాధ్యాయులు ప్రవీణ్ ,తిరుపతి రెడ్డి,శ్రీవిద్య,పాఠశాల ఛైర్మన్ నాగాయపల్లి మంగ,గోపి,వంటశాల నిర్వాహకులు రుద్ర లక్ష్మి కిష్టయ్య,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు నాగయపల్లి శివారాములు తదితరులు పాల్గొన్నారు.

## శక్తివంతమైన దేశంగా భారతదేశ ఎదగాలంటే యువత పూర్తి ఆరోగ్యంగా ఉండాలి

**హెచ్ఆర్సీ రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్ట్**

**చౌటుప్ప ల్ మార్చి 24 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో మాతృశ్రీ డిగ్రీ కాలేజ్ నందు హెచ్ఆర్సీ రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ఎన్జీవో సంస్థ సోమవారం మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్జీవో చైర్మన్ బొల్లోజు శ్యాం కుమార్ మాట్లాడుతూ దేశం శక్తివంతంగా మారాలంటే యువత శారీరకంగా మానసికంగా పూర్తి ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. మదక ద్రవ్యాలను సేవించడం ద్వారా బుద్ధి మందగిస్తుందని, నరాల బలహీనత కలుగుతుందని, అంతేకాక నేర ప్రవర్తి పెరుగుతుందని తెలియజేశారు. ఎంతో మంది యువత ఈ చెడు వ్యసనాలకు లోబడి బంగారు లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలియజేశారు. అలాగే కళాశాల ప్రిన్సిపల్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలో మంచి చెడులను తెలుసుకొని భవిష్యత్తులో ముందుకు ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ సి రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ఎన్జీవో సంస్థ ప్రతినిధులు చెన్నోజు మల్లికార్జున్, చెన్నోజు శశాంక్, కేతరాజు మహేష్, సమాచార హక్కు మానవ హక్కుల లా సమితి అధ్యక్షులు కన్నెకంటి క్రాంతి కుమార్,అన్నపూర్ణ అన్నదాన ట్రస్ట్ అధ్యక్షులు వెంకటేష్, సమాచారకు రక్షణ చట్టం జిల్లా అధ్యక్షులు శేఖర్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## నీటి కోసం నినదించిన విద్యార్థులు

**నిజాంపేట్, మార్చి24, (వార్త వేదిక సూర్య):** జలమండలి, చల్లా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో డివిజన్ 22 పరిధిలోని నిజాంపేట్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో జల సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ సుబ్బారాయుడు, విశిష్ట అతిథి కూకట్ పల్లి అడ్వకేట్ వేమూరి శ్రీలత చల్లా ఎడ్యుకేషనల్ సొసైటీ ముఖ్య కార్యనిర్వహణాధికారి చల్లా కోటయ్య హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా జల సంరక్షణ అంశంపై పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, చిత్రలేఖన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిమ్ చంద్రమోహన్, మేనేజర్ హరిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు జలమండలి సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**

**గడిచిన సంవత్సర కాలంలో వివిద కేసుల్లో ఒకరికి ఉరి శిక్ష,17 మందికి జీవిత ఖైదు**

**నిందితులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ లకు, సి.డి.ఓలకు ప్రశంసా పత్రాలు**

**నల్గొండ బ్యూరో,మార్చి24, (వార్త వేదిక సూర్య):** కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం,తప్పు చేసిన నిందితులకు శిక్ష పడే విధంగా చేసినప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయనీ, ఇందుకు గాను ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని యస్.పి శరత్ చంద్ర పవార్ కోరారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ లకు,కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ లకి ఏర్పాటు చేసిన అభినందన సభ సమావేశంలో మాట్లాడుతూ ప్రతి కేసుల్లో నిందితులకు దోషులుగా నిరూపించి శిక్షలు పడేలా పని చేయాలని అన్నారు.కోర్టు అధికారులు,ప్రాసిక్యూటర్ల సమన్వయంతో న్యాయ సలహాలు ఆడిగి పని చేయలని అన్నారు. కేసు తుది దశలో సాక్షులను, నిందితులను,బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని అన్నారు. నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయడంలో సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారితో పాటు కోర్టు డ్యూటీ సిబ్బందికి చాలా బాధ్యత ఉంటుందని చెప్పారు.కోర్టు కేసుల్లో నిందితులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవు తుందని, తద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం,నమ్మకం పెరుగుతుందని అన్నారు.గడిసిన సంవత్సర కాలంలో జిల్లా వ్యాప్తంగా వివిధ కేసులలో ఒక్కరికీ ఉరిశిక్ష పడగా 17 మందికి జీవిత ఖైదు విధించడం అభినందనీయం అని అన్నారు.

ఈ సందర్భంగా నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన ప్రాసిక్యూటర్ లక, కోర్టు డ్యూటీ అధికారులకు జిల్లా యస్.పి అభిందినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు శ్రీవాణి,అఖిల, వెంకటేశ్వర్లు,జవహర్ లాల్, రంజిత్ కుమార్,డిసిఆర్బి సిఐ శ్రీను నాయక్,కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.












# ఈనెల 29న అక్షర కళాభారతి ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ ఉగాది సంబరాలు

**వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి పురస్కారాలు**

**చౌటుప్పల్, మార్చి24, (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ లోని అక్షర కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ 31వ వార్షికోత్సవంను పురస్కరించుకొని ఈనెల 29వ తేదీన స్థానిక గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు శ్రీ విశ్వావసు నామ ఉగాది సంబరాలను నిర్వహించడం జరుగుతుందని సంస్థ వ్యవస్థాపకులు పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య, సంస్థ అధ్యక్షులు మోటె సత్తయ్య, ప్రధాన కార్యదర్శి బడుగు శ్రీరాములు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ సామాజిక సేవా రంగం, సాహిత్య, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పంచాంగ, గణిత సిద్ధాంత రంగాలలో విశేషంగా కృషి చేసిన వారికి అక్షర పురస్కారాలు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ ఉగాది అక్షర సేవా పురస్కారం నకు హైదరాబాదుకు చెందిన సిఎండి ఆఫ్ ఆర్క్ గ్రూప్ జాతీయ ప్రధాన కార్యదర్శి క్రెడయి సంస్థ గుమ్మి రామ్ రెడ్డి ని, శ్రీ విశ్వావసు నామ ఉగాది అక్షర సాహితీ పురస్కారమునకు హైదరాబాదుకు చెందిన డాక్టర్ దాసోజు పద్మావతి రాష్ట్ర అధ్యక్షులు, మహిళాభారతి నీ ఎంపిక చేసినట్లుగా వారు పేర్కొన్నారు. శ్రీ క్రోధీ నామ సంవత్సర అక్షర సేవా పురస్కారమునకు దేవరకొండ పట్టణమునకు చెందిన ప్రముఖ సాహితీ సేవా మూర్తి వనం చంద్రమౌళి ని, శ్రీ క్రోధి నామ సంవత్సర అక్షర సాహితీ పురస్కారమునకు భువనగిరికి చెందిన ప్రముఖ కవి విమర్శకులు దండమూడి శ్రీ చరణ్ లను, అక్షర కళాభారతి ప్రస్థానంలో మొదటిసారిగా శ్రీ ఎదునోజు నరసింహాచార్య సిద్ధాంతి పురస్కారమునకు సిద్ధాంత శిరోమణి బ్రహ్మశ్రీ రాళ్ల శివ రామాచార్యులను, శ్రీ బడుగు బలరాములు గారి యక్షగాన కళా రత్న పురస్కారమునకు చౌటుప్పల పట్టణమునకు చెందిన యాట వెంకటేశం ను, ప్రముఖ యక్షగాన కళాకారులు నీ ఆధ్యాత్మిక సేవా పురస్కారము నకు సంస్థాన్ నారాయణపురం నకు చెందిన ఆధ్యాత్మిక సేవా తత్పరులు సాధు వెంకన్న ను ఎంపిక చేయడం జరిగిందని, వారందరికీ ఈనెల 29వ తేదీన ఉగాది పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసే కార్యక్రమంలో పురస్కారాలను అందజేసి సన్మానించడం జరుగుతుందని సంస్థ వ్యవస్థాపకులు పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య, అధ్యక్షులు మోటె సత్తయ్య, ప్రధాన కార్యదర్శి బడుగు శ్రీరాములు తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ బ్యూరో,మార్చి24, (వార్త వేదిక సూర్య):** ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం సుమారు 100 మంది సమస్యల పరిష్కారం నిమిత్తం దరఖాస్తులు సమర్పించారు.ఈ దరఖాస్తులలో ఏప్పటిలాగే వ్యక్తిగత సమస్యలు,భూ సమస్యలు,పెన్షన్ మంజూరి,ఉద్యోగ,ఉపాధి అవకాశాలపై వచ్చాయి. దరఖాస్తుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.ప్రజావాణి దరఖాస్తులు అన్ని స్థాయిలలో జాప్యం లేకుండా పరిష్కరించాలని అన్నారు.ఒకవేళ సమస్య పరిష్కారం కానట్లయితే స్పష్టంగా ఫిర్యాదు దారుకి తెలియజేయాలని చెప్పారు.“దర్తీ ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్” పథకం కింద తిరుమలగిరి సాగర్ మండలం,రంగుండ్ల తండాలో మౌలిక వసతుల కల్పనకై గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిందిగా ఇదివరకే ఆదేశించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా రంగుండ్ల తాండలో జల్ జీవన్ కింద పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా 10 మీటర్ల లోతున వాన నీటి కట్టడాలను చేపట్టాలని,గ్రామంలో అన్ని ప్రభుత్వ సంస్థల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని,10 హెచ్ పి సోలార్ పంప్ ఏర్పాటు చేయాలని,పబ్లిక్ టాప్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ నిర్మాణం,లైబ్రరీ,స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఎం ఎస్ ఎం ఈ కింద ప్రాసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేయాలని,చేపలు పట్టుకునేందుకు ఒక ఎకరం స్థలంలో డేమాన్స్ట్రేషన్ బ్లాక్ ఏర్పాటు చేయాలని,ఉద్యాన పంటల కింద సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ వంటివి ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రంగుండ్ల లో చేపట్టే పనులు ఇతర గిరిజన గ్రామాలలో చేపట్టే విధంగా మోడల్ గా నిలవాలని చెప్పారు. 52 గిరిజన గ్రామాలలో ఈ పథకాన్ని అమలు చేసేందుకు అవకాశం ఉందని ఆమె తెలిపారు. అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్,ఇతర అధికారులు ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించారు.





# గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతి పత్రం

**తుర్కపల్లి మార్చ్ 24 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో తుర్కపల్లి ఎంపీడీవో ఎంపీవో సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో నోటీస్ ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులు గత ఐదు ఆరు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలు వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వేతనాలు పెంచి కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగింది రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి సంవత్సరం కాలం పూర్తయినప్పటికీ గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదు అన్నారు పంచాయతీ సిబ్బందిని కూడా రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని జీవో నెంబర్ 51 నీ సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి పాత కేటగిర్లన్నింటినీ కొనసాగించాలని ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలని పంచాయతీల అవసరాల ప్రతిపాదికన కార్మికుల సంఖ్యను పెంచాలని మరణించిన కార్మికులకు దహన సంస్కారాలకు 20వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమస్యల పరిష్కారానికై గ్రామపంచాయతీ కార్మికులు కుటుంబాలతో సహా హైదరాబాదుకు తరలిపోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం గ్రామపంచాయతీ కార్మిక నాయకులు ధనావత్ మల్లేష్ బూసి శేఖర్ కృష్ణ లక్ష్మీ నరసయ్య సిహెచ్ కృష్ణ నల్ల కరుణాకర్ మాలోత్ బాచ్య నాయక్ తూటి గణేష్ కోట లావణ్య గడ్డమీది లక్ష్మి సుగుణమ్మ మల్లయ్య నరసయ్య తదితరులు పాల్గొన్నారు



## తాగు,సాగు,నీటికోసం గంధమల్ల నిర్మాణం పనులు త్వరితగతిన ప్రారంభించాలి

**రేషన్ డీలర్ల సమస్యలపై, గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణంపై అసెంబ్లీలో ప్రసంగించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**తుర్కపల్లి, మార్చి 24 (వార్త వేదిక సూర్య):** తాగు,సాగు,నీటికోసం గంధమల్ల నిర్మాణం పనులు త్వరితగతిన ప్రారంభించాలని అసెంబ్లీలో ప్రభుత్వ.విప్ బీర్ల అయిలయ్య ప్రసంగించారు. ఆలేరు నియోజకవర్గం అత్యంత వెనుకబడిన కరువు పీడిత ప్రాంతం ఇక్కడ ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక అందరూ వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తారనీ అన్నారు. సాగునీటికి తాగునీటికి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న నేపథ్యంలో తలాపునే ఉన్న తపాసు పల్లి ,నవాబుపేట రిజర్వాయర్ నుండి రాజపేట,గుండాల మండలాలకు శాశ్వత ప్రతిపాదికన నీటి కేటాయింపు చేసి కాలువలకు మరమ్మతులు చేసి సాగునీరు అందించాలని కోరారు. ఆలేరు నియోజకవర్గానికి వరప్రదయిని అయిన గంధమల్ల రిజర్వాయర్ కు ఈ ఆర్థిక సంవత్సరంలో నిధులు కేటాయించి రిజర్వాయర్ ను తొందరగా పూర్తి చేయాలని కోరారు.



**రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి.**

ఎలక్షన్స్ ముందు తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్లకు హామీ ఇచ్చిన విధంగా ప్రతి డీలర్కు 5000 రూపాయల వేతనము, క్వింటాలుకు 300 కమిషన్ ను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లిస్తామని మాట ఇవ్వడం జరిగింది మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వారికి ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పని చేయాలి

**పోలీసు గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్గొండ బ్యూరో,మార్చి24, (వార్త వేదిక సూర్య):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో ఎస్పీ శరత్ చంద్ర పవార్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.



# శివ బాలాజీ, మధుమితల 'గోదారికే సోగ్గాన్నే'

విష్ణు మంచు ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలోని అవా మ్యూజిక్ బ్యానర్‌పై శివ బాలాజీ, మధుమిత సంయుక్తంగా నటించిన జానపద గీతం 'గోదారికే సోగ్గాన్నే'. రెడ్ లారీ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ పాటను విడుదల చేశారు. ఈ గీతం విడుదల సందర్భంగా శనివారం నాడు శివ బాలాజీ, మధుమిత మీడియాతో ముచ్చటించారు. ఈ క్రమంలో శివ బాలాజీ మాట్లాడుతూ .. 'ఈ పాటలో కంటెంట్ 8 నిమిషాలు ఉంటుంది. పాటలోనే కథ మొత్తం చెప్పాలి. ఈ కాన్సెప్ట్‌కి మ్యూజికల్ నెరేషన్ అని పేరు పెట్టాను. ముందుగా మేం నటిస్తామని అనుకోలేదు. ఈ కాన్సెప్ట్ నా వద్దకు వచ్చింది. ఆ తరువాత మధుమిత ప్రాజెక్ట్‌లోకి వచ్చారు. మేం ఇద్దరం సింగిల్ టేక్‌లో చేశాం. సెట్స్ మీద చాలా ఇంప్రోవైజ్ చేశాం. ఏ షాట్‌కి కూడా కష్టపడలేదు. ఈ పాటకు రెండు క్లైమాక్స్ ప్లాన్ చేశాం. పాట అద్భుతంగా వచ్చింది. అందరికీ నచ్చుతుంది' అని అన్నారు.

మధుమిత మాట్లాడుతూ .. 'సోషల్ మీడియాలోని ఇన్ ఫ్లూయెన్సర్ టాలెంట్‌ను మరింతగా బయటకు తీసుకు రావాలనే ఉద్దేశంతో ఈ మ్యూజికల్ ఆల్బమ్స్‌ను స్టార్ట్ చేశారు. ఈ క్రమంలో నా వద్దకు ఈ పాట వచ్చింది. కాన్సెప్ట్ నాకు చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. జంటగా మమ్మల్ని అందరూ ప్రేమిస్తుంటారు. మళ్లీ ఇన్నేళ్ల తరువాత ఇలా పాటతో జంటగా అందరి ముందుకు రాబోతున్నాం. ఇందులో మాట్లాడిన గోదారి యాస కూడా అద్భుతంగా అనిపిస్తుంది. అందరినీ ఆకట్టుకునేలా ఈ పాట ఉంటుంది' అని అన్నారు.

# ఫుల్ ఫన్ ఎంటర్‌టైనర్ 'రాబిన్‌హుడ్'

### - డైరెక్టర్ వెంకీ కుడుముల

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్ తో నిర్మించారు. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథి పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకీ కుడుముల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**రాబిన్‌హుడ్ జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది?**

భీష్మ సినిమా తర్వాత చిరంజీవి గారి కోసం ఒక కథ అనుకున్నాను. ఆయనకి ఫస్ట్ ఐడియా చెప్తే చాలా ఎక్సైట్ అయ్యారు. నేను చిరంజీవికి ఫ్యాన్ బాయ్ ని. చాలా అద్భుతంగా ఉండాలని స్టోరీ, స్క్రీన్ ప్లే డెవలప్మెంట్ కి చాలా సమయం తీసుకుని చేశాను, అయితే ఎక్కడో ఓ దగ్గర చిరంజీవి గారిని సాటిస్ఫై చేయలేకపోయాను.

మేము అనుకున్నలాగా అది అవ్వలేదు. మరో కథతో వస్తానని చెప్పాను. తర్వాత నితిన్ అన్నని కలిశాను. నేను హీరోని బట్టి కథ రాస్తాను. రాబిన్‌హుడ్ ఐడియా ముందే వుంది. నితిన్ అన్నతో ఫిక్స్ అయ్యాక ఆయనకి తగ్గట్టుగా కథని మలిచాను.

**భీష్మ తర్వాత నితిన్ తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

భీష్మ సినిమాతో మా మధ్య కంఫర్టబుల్ జర్నీ వచ్చింది. నేను అంతకుముందే అ ఆ సినిమాకి అసోసియేట్ డైరెక్టర్ గా పని చేశాను. అప్పటినుంచి నితిన్ అన్నతో మంచి పరిచయం ఉంది. రాబిన్‌హుడ్ జర్నీ కూడా వండర్‌ఫుల్ గా జరిగింది.

**ఇందులో హీరో క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఇందులో హీరో మాన్యుపులేటర్. ఫిజికల్ స్ట్రెంత్ కంటే మెంటల్ స్ట్రెంత్ స్ట్రాంగ్ అని నమ్మే పర్సన్. సినిమాల్లో ఫస్ట్ 20 మినిట్స్ క్యారెక్టర్ ఇంట్రడక్షన్ చేయడానికి రకరకాల గెటప్స్ అలరిస్తాయి. 20 నిమిషాల తర్వాత కథ మారిపోతుంది. చాలా డిఫరెంట్ గా ఉంటుంది. ఈ సినిమానితిన్ గారి కెరీర్ లో, నా కెరీర్ లో బెస్ట్ మూవీ అవుతుందని నమ్మకం ఉంది. సినిమా అంతా రెగ్యులర్ ఇంట్రవెల్స్ లో ఫన్ ఉంటుంది. ఫ్యామిలీ అంతా కలిసి చూడదగ్గ ఎంటర్టైనర్ ఇది.

**డేవిడ్ వార్నర్ పాత్ర గురించి ?**

ఇందులో ఒక క్యామియో రోల్ ఇంటర్నేషనల్ స్టార్ చేస్తే బాగుంటుందని అనుకున్నాను. నిర్మాతలు ఎవరని అడిగినప్పుడు డేవిడ్ వార్నర్ అని చెప్పాను. నాకు క్రికెట్ చాలా ఇష్టం. అలాగే డేవిడ్ వార్నర్ ఆట కూడా ఇష్టం. అయితే ఇది సాధ్యమవుతుందని అనుకోలేదు. నిర్మాత రవి గారు చాలా సీరియస్ గా ట్రై చేసి మీటింగ్ అరేంజ్ చేశారు. నేను చాలా సర్‌ప్రైజ్ అయ్యాను. వార్నర్ ని ఢిల్లీలో కలిసి ప్రజెంటేషన్ ఇచ్చాను. ఆయన కూడా చాలా ఎక్సైట్ అయ్యారు.

వార్నర్ ఫ్యామిలీ మెన్. ఆయన పిల్లల్ని ఎంటర్‌టైన్ చేయడానికి రీల్స్



స్టార్ట్ చేయడం మొదలు పెట్టారు. అది అలా కంటిన్యూ అయిందని చెప్పారు. ఆయన చాలా కాన్ఫిడెంట్ గా యాక్ట్ చేశారు. ఆయనకి ఆ కాన్ఫిడెన్స్ ఉండడం వల్లే రీల్స్ కూడా అంత అద్భుతంగా చేయగలిగారు.

**రాజేంద్రప్రసాద్ క్యారెక్టర్ గురించి?**

ఈ సినిమాలో రాజేంద్ర ప్రసాద్ ది చాలా ఇంపార్టెంట్ రోల్. ఆయన సెక్యూరిటీ ఏజెన్సీ నడుపుతుంటారు. ఆయన్ని హీరో మాన్యుపులేట్ చేసి ఓ సీరియస్ వరల్డ్ లోకి తీసుకెళ్తాడు. ఆయన అమాయకంగా అందులో ఇరుక్కుపోతాడు. ఈ క్యారెక్టర్ రాసినప్పుడు నుంచి ఆయనే కనిపించారు.

**శ్రీలీలా క్యారెక్టర్ ఎలా ఉంటుంది ?**

టాలెంట్ ఉండడం వేరు. టాలెంట్ ఉందని ఊహించుకోవడం వేరు. ఇందులో శ్రీలీల క్యారెక్టర్ రెండో టైపు(నవ్వుతూ) వెరీ ఇంటలెక్చువల్ అనుకునే అమ్మాయి. చాలా ఫన్నీగా ఉంటుంది. ఆ క్యారెక్టర్ లో చాలా ఎంటర్‌టైన్మెంట్ ఉంటుంది.



# 'కన్నప్ప' ప్రయాణంతో శివ భక్తుడిగా మారిపోయాను

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' ప్రమోషన్స్ జోరందుకున్నాయి. అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై డా. మంచు మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు.

ఈ మూవీని ఏప్రిల్ 25న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా రెడ్ లారీ ఫిల్మ్ ఫెస్టివల్‌లో కన్నప్ప టీం పాల్గొంది. ఈ కార్యక్రమంలో

విష్ణు మంచు మాట్లాడుతూ.. 'నేను మామూలుగా ఆంజనేయ స్వామి భక్తుడ్ని. కానీ కన్నప్పతో ప్రయాణం ప్రారంభం అవ్వడంతో శివ భక్తుడిగా మారిపోయాను. కన్నప్ప సినిమా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. ప్రభాస్ పాత్రను ఎంత ఊహించుకున్నా.. అంతకు మించి అనేలా ఉంటుంది. కన్నప్ప ప్రయాణంలో నేను ఎంతో నేర్చుకున్నాను. ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా కన్నప్ప భారీ ఎత్తున రిలీజ్ కాబోతోంది' అని అన్నారు.

# 'ఓ భామ అయ్యో రామ' టీజర్

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. వేసవిలో ఎంటర్‌టైన్‌చేయనున్న ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా నిర్మాత హరీష్ మాట్లాడుతూ " ఈ సినిమా చేసిన నా టెక్నిషియన్స్, ఆర్టిస్ట్‌లు ఎంతో సపోర్ట్ చేసి మంచి ప్రొడక్ట్‌ను తీసుకొచ్చారు.

బెస్ట్ క్వాలిటీ సినిమా ఇవ్వబోతున్నాం. పూర్తి ఎంటర్‌టైనింగ్‌గా రాబోతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకుంటుంది. తప్పకుండా నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉంది అన్నారు.






# జల సంరక్షణ కోసం అందరూ కృషి చేయాలి

## చంద్రమోహన్ రెడ్డి ప్రెసిడెంట్ అగ్రికల్చర్ కాలనీ

**హైదారాబాద్, మార్చి24, (వార్త వేదిక సూర్య):** సమస్త జీవకోటికి నీరే జీవనాధారం, నీరు చాలావిలువైనది ఒక్క చుక్క నీటిని కూడా సృష్టించ లేము ఉన్న నీటిని పొదుపుగా వాడుకుందాం, వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా ఒడిసి పెట్టుకుందాం, నీటి వృధాను అరికడుదాం అని తెలియజేస్తూ జల మండలి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా మార్చి22 నుండి మార్చి31 వరకు నీటి వృధా ను అరికట్టడం, ఇంకుడు గుంతల నిర్మాణం వాటి నిర్వహణ పద్ధతుల గురించి వివరిస్తూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరం అభినందనీయం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు కొంతకాలం పాటు నిర్విరామంగా నిర్వహిస్తే బాగుంటుంది. కావున తాము ఈ అవగాహన కార్యక్రమాలలో పాల్గొని జల సంరక్షణకు చేసేందుకు గానూ శ్రీవిశ్వాసన నామ సంవత్సర ఉగాది పర్వదినం రోజు కాలనీ వాసులం దరితో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి పర్యావరణ పరిరక్షణ, జల సంరక్షణ, సహజ వనరుల సంరక్షణ కోసం తమ కాలనీ ప్రజలు కృషి చేస్తారని అగ్రికల్చర్ కాలనీ ప్రసిడెంట్ చంద్రమోహన్ రెడ్డి అధ్యక్షతన జలమండలి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ నిర్వహించిన సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ సుబ్బారావు, ట్రెజరర్ జితేందర్ రెడ్డి, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్, రామచంద్రవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి ప్రాముఖ్యత, హైడ్రోజన్ ఇన్ క్యాన్సర్ ట్రీట్మెంట్‌పై సదస్సు

**హైదరాబాద్,మార్చి24, (వార్త వేదిక సూర్య):** ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా హైడ్రోనెక్స్ట్ 2025, అయాన్ ఎక్స్ఛేంజ్, ది మోడరన్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్యం, స్థిరత్వం, భవిష్యత్తులో నీటి ప్రాముఖ్యత అంశంపై పరిశ్రమ నాయకులు, శాస్త్రవేత్తలు, నిపుణులు సోమాజి గూడలోని ధి పార్క్‌లో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమా నికి ది మోడరన్ లివింగ్ బిజినెస్ హెడ్ రవికాంత్ నిమ్ నాయకత్వం వహించారు, "అయాన్ ఎక్స్ఛేంజ్ ఇండియా మొత్తం నీటి నిర్వహణలో 60 సంవత్సరాల అనుభవం గల సంస్థ. హైడ్రోజన్ వాటర్ ఫర్ వెల్‌నెస్-ది నెక్ట్స్ రివల్యూషన్," నీటి-సానుకూల భవిష్యత్తు కోసం టిఎంఎల్ యొక్క లక్ష్యంను




హైలైట్ చేస్తూ కీలకోపన్యాసం చేశారు. "నీరు అనేది పరివర్తన. హైడ్రోనెక్స్ట్ 2025 ఆరోగ్యం, దీర్ఘాయువు గురించి," టిఎంఎల్ నిబద్ధతపై చర్చించారు. ఈ సందర్భంగా డా. ఎస్. శ్రీధర్ (ఐఐసీటీ) సుస్థిరతలో పొరల గురించి చర్చించగా, డా. బి. దినేష్ కుమార్ (ఐసిఎంఆర్-ఎన్ఐఎన్, ఎఫ్ఎస్ఎస్ఏఐ) నీటి పొదుపుపై వివరించారు. డా. మనోజ్ కురియకోస్ నీటి హీలింగ్ ఎనర్జీ, శ్రీనివాసులు (సర్టిఫైడ్ హైడ్రోజన్ అడ్వైజర్) హైడ్రోజన్ నీటి ప్రయోజనాల గురించి తెలిపారు. డా. భరత్ పటోడియా (ఆంకాలజిస్ట్) క్యాన్సర్ చికిత్సలో హైడ్రోజన్ ఉపయోగంపై మాట్లాడారు. సుధాకర్ రావు నీటిపై అవగాహన కల్పించారు. హవాయి స్లైడ్ గిటారిస్ట్ జయవంత్ నాయుడు సంగీతం, వెల్నెస్ ని కనెక్ట్ చేసారు, ఆ తర్వాత వాటర్ ఫర్ ది వాయిస్‌లెస్ జంతువుల కోసం వాటర్ బౌల్‌లను ప్రమోట్ చేశారు.

# అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల మార్చ్ 24 (వార్తా వేదిక సూర్య):** జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానకు దెబ్బతిన్న నల్ల ఎల్లారెడ్డి,ఏలేటి రాజిరెడ్డి మొక్కజొన్న పంటలను సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ రైతులతో కలిసి సందర్శించారు దెబ్బతిన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ

రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దు అని,అకాల వర్షాలకు పంట నష్టం వెంటనే జిల్లా,మండల స్థాయి వ్యవసాయ అధికారులు, రైతు నాయకులతో మాట్లాడాను అని పంట నష్టాన్ని అంచనా వేయటం జరుగుతుందన్నారు

రైతు పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ఏకకాలంలో 21 వేల కోట్ల రైతు రుణమాఫీ,4



ఎకరాలకు రైతు భరోసా అమలు చేయడం జరిగిందన్నారు.

లక్ష్మి పూర్ సీడ్ ప్రాసెస్ యూనిట్ అతి త్వరలో పూర్తి అవుతుందని గత ప్రభుత్వ హయంలో నిధుల కొరతతో కొంత ఆలస్యం అయిందని అన్నారు,కౌలు రైతులు,రైతు కూలీల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని,



రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు

వెంట నాయకులు ముస్కు ఎల్లారెడ్డి,గడ్డం నారాయణ రెడ్డి,నక్కల రవీందర్ రెడ్డి, చెరుకు జాన్,బాల ముకుందం,సత్తి రెడ్డి, పురిపాటి రాజిరెడ్డి, గర్వందుల గంగన్న,అంకం సతీష్,రాజేశ్వర్ రెడ్డి, ఏవో. తిరుపతి, ఏఈఓ హరీష్,రైతులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**